


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 346 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 16 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :346 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 16 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

80 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

### సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం





- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపు
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ
- వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం

## లోక్ భవన్‌లో గవర్నర్ 'ఎట్ హోం'..



### సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో 'ఎట్ హోం'
- గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో తేనీటి విందు
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- పాల్గొన్న మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు
- గవర్నర్, ముఖ్యమంత్రి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు



వివరాలు 2లో..








## సప్తధార.. సంకల్పం

### ..ఇదే అభివృద్ధికి దిక్సూచి



### ప్రధాని మోదీ సరికొత్త నినాదం

## జెన్‌జీకి అధిక ప్రాధాన్యం

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- యావత్ ప్రపంచం ముందు మనకున్న సవాల్ ఇదే
- 140 కోట్ల మంది పౌరుల కృషి, ప్రయత్నంతో లక్ష్యాన్ని చేరుతాం.
- భారత్ ధైర్యానికి నిదర్శనంగా నిలవాలి
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం హైలైట్స్

వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనకు ఏడు రంగాలే అభివృద్ధికి సప్తధారలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'సప్తధార శక్తి' పేరుతో ఉత్పాదకత నుంచి వ్యవసాయం, సాంకేతికత నుంచి రక్షణ, గ్రీన్ ఎనర్జీ నుంచి సాంస్కృతిక ప్రభావం వరకు ఏడు కీలక రంగాలపై దేశ భవిష్యత్ నిర్మాణాన్ని కేంద్రీకరిస్తున్నట్లు వెల్లడించారు. యువశక్తినే ఈ మార్పునకు ప్రధాన చోదకశక్తిగా పేర్కొంటూ.. 2047 నాటికి భారతన్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

ఉత్పాదక రంగం వ్యవసాయ, ఆహార భద్రత సాంకేతికత, ఆవిష్కరణలు ఇన్ఫ్రాస్ట్రక్టర్, కనెక్టివిటీ శక్తి రక్షణ శక్తి గ్రీన్ ఎనర్జీ కల్చర్ ఇన్ఫ్లూయిన్స్, సాఫ్ట్ పవర్

ఈ ఏడు రంగాలు కలిసికట్టుగా పని చేసినప్పుడే 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారం అవుతుంది..

-వరేంద్ర మోదీ, భారత ప్రధాని

మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి క్రెడిట్ తీసుకోండి

-విపక్షాలకు ప్రధాని మోదీ పిలుపు

## వికసిత్ భారత్..

2047 లక్ష్యంగా దూసుకెళ్తున్న దేశం

- యువతే... భారత్ బలం
- ఏడాదిలో కోటి మందికి ఏఐ శిక్షణ
- ప్రపంచ ఏఐ నాయకత్వం దిశగా భారత్
- 12 ఏళ్లలో ఆర్థిక శక్తిగా ఎదిగాం
- 2.5 లక్షలకు పైగా స్టార్టప్లు
- నక్సలిజంపై ఉక్కుపాదం




## వందేమాతరం గానంతో.. పులకించిన ఎర్రకోట

### మువ్వన్నెల జెండాతో ఉప్పొంగిన దేశభక్తి

- 13వసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మోదీ
- ఆకాశం నుంచి పూలవాన.. స్వదేశీ ఫిరంగుల మోత
- కెప్టెన్ సోనియా చౌహాన్ నేతృత్వంలో త్రివిధ దళాల వందనం
- జ్ఞానపథంలో 2500 మంది కెడెట్ల అద్భుత ప్రదర్శన
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి



- విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- కులమతాలకు అతీతంగా స్వర్ణాంధ్ర సాధన కోసం పనిచేద్దామని పిలుపు

పెన్ పవర్ డెస్క్:కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

- మిగతా 2లో

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది



- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య
- వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ

బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

- మిగతా 2లో



## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు..

### హర్మూజ్ జలసంధి ఇరాన్‌దే: ట్రంప్ ప్రకటనపై ఇరాన్ కౌంటర్

- హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానన్న ట్రంప్
- ట్రంప్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్ మంత్రి కాజెమ్ గరీబాబాడీ
- హర్మూజ్ పై పూర్తి నియంత్రణ తమ చేతుల్లోనే ఉంటుందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మాటల యుద్ధం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌తో జరుగుతున్న పోరులో విజయం సాధించిన అనంతరం హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

- మిగతా 2లో

## అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే



పెన్ పవర్ డెస్క్:కాక్రోచ్ జనతా పార్టీ అధి కారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా శనివారం ఉదయం కొద్దిసేపు నిలిచిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమ గొంతును అణచివేసే ప్రయత్నం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఉదయం 6.16 గంటలకు ఖాతా తొలగించారని ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు.

- మిగతా 2లో

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

### ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

- ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో నిర్మలా సీతారామన్ సమావేశం
- ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన
- మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల



- మిగతా 2లో

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

### ఐదుగురు సైనికులు గల్లంతు

- అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు వేర్వేరు విపత్తు ఘటనలు
- కొండచరియలు విరిగిపడి నలుగురు కూలీలు మృతి చెందినట్లు అనుమానం
- ఆకస్మిక వరదలో ఐదుగురు ఆర్మీ జవాన్లు గల్లంతు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం



- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

## వత్తిడిలో సేనాని పవన్ పై పెరుగుతున్న భారం!

జనసేన పార్టీలో అంతా తానే అయి పవన్ కల్యాణ్ చూసుకోవాల్సి వస్తోంది. ఇది ఆయనకు శారీరకంగా, మానసికంగా వత్తిడికి గురి చేస్తుంది. పార్టీని గాడిలో పెట్టే మరో కీలక నేత లేకపోవడం జనసేనకు మైనస్ గా చెప్పాలి. జిల్లాల్లో, నియోజకవర్గాల్లో జనసేన నేతలు, కూటమి పార్టీలతో సయోధ్య లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. దీనికి ప్రధాన కారణం .. పవన్ కల్యాణ్ ఏ నిర్ణయమైనా తానే తీసుకోవాలని భావించడం వల్లనే. అది ఆయనకు మానసిక వత్తిడి తెస్తుందని చెబుతున్నారు. ఇందుకోసం ఒక కమిటీని నియమించి, వారి చేత జిల్లాల్లో నెలకొన్న విభేదాలను పరిష్కరించే బాధ్యతను అప్పగిస్తే చాలా వరకూ పవన్ కల్యాణ్ కు రిలీఫ్ గా ఉంటుందని ఆయన సన్నిహితులు అభిప్రాయపడుతున్నారు.

**ఏ ప్రాంతమయినా కావచ్చు...**

ఒంగోలు కావచ్చు.. నెల్లూరు కావచ్చు... మరో జిల్లా కావచ్చు.. జనసేన, టీడీపీ ల మధ్య, జనసేన నేతల మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఏదైనా ఆదిలోనే తుంచి వేస్తే ఎలాంటి రాజకీయ నష్టం జరగదు. కానీ చూసీ చూడనట్లు వ్యవహరించినా, ఒక ప్రకటన చేసి వదిలేసినా నేతల్లో పెద్దగా మార్పు రాదని చెబుతున్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలంటే ఒక కమిటీ జనసేనకు అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వివాదం ప్రారంభయిన వెంటనే నిజానిజాలను అక్కడకు వెళ్లి కమిటీ పరిశీలించి స్థానిక నేతలతో మాట్లాడి జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు నివేదిక ఇవ్వొచ్చు. కానీ ఆ పని గ్లాస్ పార్టీలో జరగడం లేదు. అంతా పవన్ కల్యాణ్ దగ్గరుండి, వివరాలను సేకరించి ఆదేశాలు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**రెండేళ్లలోనే ఇలా ఉంటే...**

రెండేళ్లలోనే ఇంతగా పరిస్థితులుంటే.. రానున్న కాలంలో మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అనేక కారణాలతో గొడవలు తారాస్థాయికి చేరుకునే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు. అలాగని అన్నీ పవన్ కల్యాణ్ దగ్గరుండి వాటిని పరిష్కరించాలంటే అది సాధ్యం కాదు. అందుకే కీలక, నమ్మకమైన నేతలతో ఒక కమిటీని నియమించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. నేరుగా పవన్ కల్యాణ్ ఎంట్రీ ఇచ్చి వివాదాలను పరిష్కరించాలని భావిస్తే మాత్రం అది అసాధ్యం.. ఆచరణ సాధ్యం కాదని జనసేన నేతలు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి సీనియర్ నేతలను కమిటీలో నియమించి వివాదాలు తలెత్తిన జిల్లాకు పంపితే కొంత వరకూ పవన్ కల్యాణ్ కూడా సానుకూలమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. లేకుంటే సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ పార్టీకి ఇబ్బందులు తెస్తారని మాత్రం చెప్పొచ్చు.

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

- మొదటి పేజి తరువాయి

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి" అని ఆయన పునరుద్ఘాటించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం**

విద్యా వ్యవస్థలో తాము చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని గర్వంగా ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్లు, డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా చేశామని, పాఠ్యపుస్తకాలపై కానీ, పాఠశాలల వద్ద కానీ ఎక్కడా ముఖ్యమంత్రి లేదా తన ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు ఇచ్చామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు.

**మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం**

లక్షలాది మంది త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని లోకేశ్ అన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను ఎగురవేయడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. తన తాత, స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద ఉన్న జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం అరుదైన గౌరవమని తన వ్యక్తిగత ఆనందాన్ని పంచుకున్నారు. విజయవాడ నగరం విద్య, కళలకు నిజమైన రాజధాని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే

- మొదటి పేజి తరువాయి

6.45 గంటలకు ఖాతాను పునరుద్ధరించినట్లు మరో పోస్టులో తెలిపారు. ఇలాంటి చర్యలకు తాము భయపడమని దీప్కే పేర్కొన్నారు. తమను అడ్డుకోవాలనుకునేవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించడానికి ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. "స్కూల్ ఠీక్ కరో" ప్రారంభం దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ పార్టీ అధికారంలో ఉన్నా మారడం లేదని దీప్కే అన్నారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలోని తన సొంత గ్రామమైన సంతుక్ పింప్రీ నుంచి "స్కూల్ ఠీక్ కరో" (ూఎష్ట్రశీశీశ్రీ ్ష్త్రఱఎ ఖుతీశీ) ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు, సర్పంచ్‌లు సామాజిక తనిఖీలు చేసి నిలదీయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. భారీ ప్రచారాలకు ఖర్చు చేసే డబ్బును గ్రామీణ పాఠశాలలు, విద్యార్థుల కోసం వెచ్చిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం కోసం తాము బృందాలను ఏర్పాటు చేశామని, వారు గ్రామాలను సందర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా గ్రామీణ విద్యార్థులు పాఠశాలల్లో కనీస సౌకర్యాల కోసం ఇంకా ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదని దీప్కే పేర్కొన్నారు.

## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు..

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ శాఖ అత్యంత ఘాటుగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా మండిపడిన ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కాజెమ్ గరీబాబాడీ, ఒక సోషల్ మీడియా ట్వీట్ ద్వారానో, యుద్ధనౌకలతో బెదిరించడం ద్వారానో లేదా ఎన్నికల ఉపన్యాసాలతోనో హర్మూజ్ జలసంధిని ఎవరూ ఆక్రమించలేరని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దేనని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్ విధించిన షరతులను అంగీకరించే వరకు జలసంధిని మూసివేయడం లేదా తెరవడం పూర్తిగా ఇరాన్ కమాండ్ నియంత్రణలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా జరిగే ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

# సప్తధార.. సంకల్పం

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు సాగుతోందని చెబుతూ, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక రోజున స్వాతంత్ర్య సమరయోధులకు, విప్లవకారులకు, మహాత్మా గాంధీకి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఇదొక చారిత్రాత్మక దినం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోట ప్రాకారాల నుంచి 'వందేమాతరం' గీతం వినిపించడం ఇదే ప్రథమం. ఈ రోజు ప్రతి ఒక్కరి హృదయంలో వందేమాతరం ప్రతిధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో మువ్వన్నెల జెండా ఎగురుతోంది, ప్రతి మదిలోనూ త్రివర్ణ పతాకం నిలిచి ఉంది" అని అన్నారు.

దేశ ఆర్థిక ప్రగతిని వివరిస్తూ.. "ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ ఫైవ్' (అతి బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు) దేశాల్లో ఒకటిగా లెక్కించేవారు. కానీ, కేవలం 12 ఏళ్లలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. గడిచిన 12 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్ పెద్ద కలలే కన్నది, కానీ ఆశించిన వేగంతో ప్రగతి సాధించలేకపోయాం. ఈ రోజు భారత్ అపూర్వమైన వేగం, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళతోంది. ఇప్పుడు 140 కోట్ల భారతీయుల సంకల్పాన్ని ఏ శక్తీ ఆపలేదు" అని మోదీ ఉద్ఘాటించారు. భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడుతూ.. "మన కలలు, సంకల్పాలు పెద్దవిగా ఉండాలి. అప్పుడే మన సామర్థ్యాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయి. భారత్ సరికొత్త శిఖరాలను అధిరోహించడానికి పెద్ద కలలు కంటోంది. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేలా నేను చూస్తాను. అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం మనల్ని కచ్చితంగా భిన్నంగా చూస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని, వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు.

**'సప్తధార'.. భారత్ అభివృద్ధికి మోదీ మాస్టర్‌ప్లాన్ ఇదే!**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన ఏడు రంగాలను 'శక్తి సప్తధార'గా అభివర్ణించారు. దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడు శక్తులను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. తయారీ రంగం, రైతులు, సాంకేతికత, గతిశక్తి, రక్షణశక్తి, హరిత ఇంధనం, సాఫ్ట్ పవర్‌ను భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగితే దేశ వృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని చెప్పారు.

1. **తయారీ రంగం:** భారత్ భవిష్యత్ వృద్ధికి తయారీ రంగమే కీలకమని మోదీ అన్నారు. విడిభాగాలతో పాటు పూర్తి ఉత్పత్తులను దేశంలోనే తయారు చేయాలని సూచించారు. నాణ్యత, తక్కువ ఖర్చు, భారీ ఉత్పత్తితో ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్ కీలకంగా మారాలని పిలుపునిచ్చారు.
2. **రైతులు:** వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాలకు మరింత ఊతమివ్వాలని ప్రధాని చెప్పారు. భారత రైతులకు ప్రపంచ మార్కెట్లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఎగుమతులను పెంచాలని సూచించారు. చిరుధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలను ప్రపంచ బ్రాండ్లుగా మార్చాలని అన్నారు.
3. **సాంకేతికత:** కొత్త సాంకేతికతలు, డేటా సెంటర్లు, రోబోటిక్స్‌లో భారత్ ప్రపంచ కేంద్రంగా ఎదగాలని మోదీ ఆకాంక్షించారు. యూపీఐతో భారత సామర్థ్యం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. దేశంలో తయారైన 6జీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు.
4. **గతిశక్తి:** దేశంలో రవాణా, అనుసంధాన వ్యవస్థలను మరింత వేగవంతం చేయాలని మోదీ అన్నారు. కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మెరుగైన మౌలిక వసతులతో వ్యాపారాలకు మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.
5. **రక్షణశక్తి:** రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశంలోనే రక్షణ పరికరాల తయారీని పెంచాలని సూచించారు. డ్రోన్లు, డ్రోన్ నిరోధక సాంకేతికతలపై పెట్టుబడులు పెంచాలని అన్నారు.
6. **హరిత ఇంధనం:** హరిత ఇంధన రంగాన్ని భారత్ అభివృద్ధికి కీలక శక్తిగా మోదీ పేర్కొన్నారు. ఈ రంగంలో కొత్త ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలని సూచించారు. భవిష్యత్ ఇంధన అవసరాలను తీర్చేందుకు హరిత ఇంధనంపై దృష్టి పెట్టాలని అన్నారు.
7. **సాఫ్ట్ పవర్:** యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్ భారత్ సాఫ్ట్ పవర్‌ను పెంచుతాయని మోదీ చెప్పారు. సృజనాత్మక రంగాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. పర్యాటక రంగంలోనూ భారత్‌కు ఉన్న అవకాశాలను మరింతగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ**

దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని అన్నారు. అయితే సాయుధ నక్సల్స్ అంతమైనా వారి భావజాలం పూర్తిగా అంతం కాలేదని పేర్కొన్నారు. మావోయిస్టు ఆలోచనా విధానం ఉన్న కొందరు సంస్థలు, వ్యవస్థల్లోకి చొరబడి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నామని మోదీ తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు నక్సలిజం దేశంలోని అనేక ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. యువత, కుటుంబాలు, భద్రతా బలగాలు ఈ హింసతో తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. తుపాకీ భయంతో ప్రజలను బందీలుగా మార్చిన పరిస్థితులు ఉండేవని, రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచేందుకు మావోయిస్టులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రస్తుతం నక్సలిజం చివరి దశలో ఉందని, పూర్తిగా నిర్మూలించే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

సాయుధ నక్సలిజంపై పోరాటంతోనే తమ పని పూర్తికాదని మోదీ స్పష్టం చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు హింస, అరాచకాన్ని ప్రోత్సహించేందుకు వివిధ మార్గాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే ఇలాంటి వారిని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా నక్సలిజం నిర్మూలనను ప్రశంసించారు. దశాబ్దాలుగా దేశానికి తీవ్ర సవాలుగా ఉన్న నక్సలిజాన్ని అంతం చేయడం గొప్ప విజయమని అన్నారు. గతంలో నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుగ వంటి కార్యక్రమాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెరగడం మార్పునకు నిదర్శనమని తెలిపారు.

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

"భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

**గత పాలన విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం" అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు.

**పెట్టుబడుల వెల్లువ, ఉద్యోగాల కల్పన**

పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. తద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను నిరూపించాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుంది. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం" అని సీఎం పేర్కొన్నారు.

**వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట**

'అన్నదాత సుఖీభవ' కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని, వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. "లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ యూనివర్సిటీకి శ్రీకారం చుడతాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నాం. గత 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టులపై రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ఫేజ్–1ను త్వరలో ప్రారంభిస్తున్నాం. వంశధార–నాగావళి అనుసంధానం 73 శాతం పూర్తయింది. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం" అని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత**

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని సీఎం వివరించారు. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామన్నారు. మహిళా సాధికారతకు 'స్వయం బ్రాండ్', పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నకిలీ మద్యంపై ఉక్కుపాదం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించామని, ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని స్పష్టం చేశారు. 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ద్వారా గంజాయి, డ్రగ్స్‌ను అణిచివేస్తున్నామని తెలిపారు.

ఈ వేడుకల్లో భాగంగా ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి పతకాలను ప్రదానం చేశారు.

## లోక్ భవన్‌లో గవర్నర్ 'ఎట్ హోం'..

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులను గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి ఇరువురూ ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గవర్నర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సైనిక అధికారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడిగా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కాకినాడలో ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ లో పాల్గొన్న అనంతరం పవన్ తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో, ఆయన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనడంలేదని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్‌లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్–ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా–పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం.. ఐదుగురు సైనికులు గల్లంతు

అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శుక్రవారం సాయంత్రం వేర్వేరు జిల్లాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతవగా, నలుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడమే ఈ దుర్ఘటనలకు ప్రధాన కారణం.

దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంపులో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా వచ్చిన ఆకస్మిక వరద, 5వ గ్రెనేడియర్‌కు చెందిన రెండు షెల్టర్లను ముంచెత్తింది. ఈ వరద ఉధృతిలో ఏడుగురు సైనికులు కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని సిబ్బంది సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. కియోజరింగ్–బయాచింగ్ రహదారి నిర్మాణ పనుల వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ శిథిలాల కింద పలువురు చిక్కుకోగా, నలుగురు కార్మికులు మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ రెండు ఘటనల సమాచారం అందిన వెంటనే, సమీపంలోని పోస్టుల నుంచి సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి.

# వికసిత భారత్ .. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి
- ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా ను ఆవిష్కరించిన మంత్రి
- 680 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేత
- లబ్ధిదారులకు 358 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 15**

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో వికసిత భారత్, స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన 80 వ స్వాతంత్ర్యదిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్.పి. వి.హర్షవర్ధన్ రాజు తో కలిసి ప్రత్యేక వాహనంలో ప్రయాణించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. రాష్ట్రాన్ని 2047 నాటికి సుమారు రూ.200 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటం, ప్రతి ఒక్కరి తలసరి ఆదాయాన్ని సుమారు రూ.36 లక్షలకు పెంచటం, ఏటా 15 శాతానికి పైగా వృద్ధిరేటు సాధించడం ప్రధాన లక్ష్యాలుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఈ దిశగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా తన ప్రసంగంలో మంత్రి వివరించారు. ఈ వేడుకలలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ పి.వి.రమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు, కరువది వెంకటేశ్వర్లు, గంగవరపు వందనం, ఆదిపూడి వెంకటసుబ్బారావు, గొల్లపూడి వీరాస్వామి ల కుటుంబ సభ్యులను మంత్రి, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్వయంగా వారి సీట్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు. లిఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలులి వ్యవసాయ, దాని అనుబంధ విభాగాలు, పంచాయతీ, డీ.ఆర్.డీ.ఏ, డ్వామా, మెడికల్, ఎక్సైజ్ - ప్రొహిబిషన్, సాంఘిక సంక్షేమం, విద్య, ఏపీఎస్ఆర్టీసీ, గనులు - భూగర్భ వనరుల శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న పథకాలను తెలియజేసేలా ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్, మెప్మా, విద్యాశాఖ, మత్స్యశాఖ, స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డు శాఖ, ఇరిగేషన్, పరిశ్రమలు, అటవీ, కార్మిక, వ్యవసాయ, ప్రకృతి సేద్యం, పశుసంవర్ధకం శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను కూడా మంత్రి, కలెక్టర్, ఎస్పి, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆసక్తిగా వీక్షించారు. రైస్ ఇంజనీరింగ్ కాలేజ్, డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, భాష్యం ఉన్నత పాఠశాల, శ్రీ సూర్య నికేతన్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు దేశభక్తిని చాటేలా ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షించాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించడంలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసే విధానాన్ని తెలిపేలా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది.

**విజేతలు వీరే...:** శకటాల రూపకల్పన, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో ప్రతిభ చూపినవారికి మంత్రి స్వామి జ్ఞాపికలను అందించారు. శకటాలలో మెడికల్, డ్వామా, వ్యవసాయ - దాని అనుబంధం శాఖలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. డిఆర్డిఏ కు కన్సోలేషన్ బహుమతి లభించింది. స్టాల్స్ లో స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డు సచివాలయ, కార్మిక, పశు సంవర్ధక శాఖలు మొదటి మూడు స్థానాలలో నిలిచి బహుమతులు పొందాయి. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన వారిలో డ్రీమ్స్ హై స్కూల్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, శ్రీ సూర్య విద్యా నికేతన్ లకు తొలి మూడు బహుమతులు వచ్చాయి. భాష్యం స్కూల్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి దక్కింది. రహదారి భద్రతపై అవగాహన కల్పించిన వివిధ శాఖల సిబ్బందితో కూడిన బృందానికి కూడా ప్రత్యేక బహుమతిని మంత్రి ప్రదానం చేశారు.

**ప్రతిభకు పట్టం..:** విధుల నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేస్తూ ప్రతిభను చూపిన అధికారులకు, సిబ్బందికి, విశిష్ట సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు కలిపి మొత్తం 680 మందికి ప్రతిభ పురస్కారాలను ఈ వేడుకలలో మంత్రి ప్రదానం చేశారు.

**రూ.358.58 కోట్ల చెక్కులు పంపిణీ...:** డిఆర్డిఏ సభ్యులకు రూ.325.70 కోట్లు, మెప్మా సభ్యులకు రూ.32.72 కోట్ల రుణాలను, ఏపీఎంఐపి పథకంలో లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువైన బ్యాంకు చెక్కులను మంత్రి అందించారు.

**కలెక్టరేట్లో...:** దీనికి ముందుగా ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ సమగ్ర అభివృద్ధిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం తన క్యాంపు కార్యాలయం, హైదర్ క్లబ్, మునిసిపల్ కార్యాలయంలో కూడా జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పెన్ పవర్
## మార్కాపురం - ప్రకాశం

# త్రివర్ణ పతాకాలతో వెలిగిన మార్కాపురం

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

## ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శకటాలు





**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 15**

దేశమంతా జాతీయోత్సవ సంబరాలు నెలకొనగా, మార్కాపురం జిల్లా కేంద్రంలోని ఎస్.వి.కె.పి. కళాశాల ప్రాంగణం త్రివర్ణ శోభతో కన్నులపండువగా మారింది. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు వెంకట శివరామి రెడ్డి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల సాంస్కృతిక వైభవం..**

2025-26 విద్యా సంవత్సరానికి చెందిన పలు విద్యాసంస్థలు, అకాడమీల విద్యార్థులు అందించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. దేశభక్తి నృత్యాలు, దేశ సమగ్రతను చాటే నాటికలు, దేశభక్తి గీతాలతో వాతావరణం భక్తిపూరితంగా మారింది.

**ఈ వేడుకల్లో పాల్గొన్న సంస్థలు..**

జవహర్ నవోదయ విద్యాలయం, స్టైల్ డాన్స్ అకాడమీ, ఏపీఆర్ఎస్ గణపవరం, నాట్యాంజలి నృత్యాలయం, జెడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల, కమలా హైస్కూల్, ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ దొర్నాల, వాసవి విద్యా నికేతన్, కేజీబీవీ పుల్లలచెరువు, ఓం సాయి వికాస్ విద్యానికేతన్, కేజీబీవీ రాయవరం, శ్రీ అరబిందో స్కూల్.జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.

**ప్రభుత్వ ప్రగతిని చాటిన శకటాలు..**

ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు గత రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. మార్కాపురం మున్సిపాలిటీ - పురపాలన శాఖ,ప్రకృతి వ్యవసాయం - వ్యవసాయ శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా నీటి యాజమాన్య సంస్థ,పంచాయతీరాజ్ శాఖ - స్వర్ణ గ్రామ పంచాయతీలు,సాంఘిక సంక్షేమ శాఖ,విద్యుత్ శాఖ,ప్రగతిరథం - వెలుగు, తదితర శకటాలు ఆకర్షణగా నిలిచాయి. కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. యువత క్రమశిక్షణతో దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వేడుకలు జాతీయ భావంతో, దేశభక్తి ఉత్సాహంతో ముగిశాయి.

# పేదలకు మంచి చేయాలన్నదే చంద్రబాబు తపన -ఎంపీ వేమిరెడ్డి



- -అభివృద్ధి, సంక్షేమం మీ కళ్ళముందే కనిపిస్తోంది
- -నిధులు తేవడంలో ఎమ్మెల్యే ఇంటూరి తర్వాతే ఎవరైనా
- -పెదపట్టపుపాలెంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ-ఎమ్మెల్యే ఇంటూరి
- - స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా తీర్పు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపు

**ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు 15:**

మండలంలోని పెద్దపట్టపుపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభోత్సవం చేశారు. గ్రామ సమీపంలోని బకింగ్ హామ్ కాలువపై 20 లక్షల రూపాయల సొంత నిధులతో ఎంపీ వేమిరెడ్డి బ్రిడ్జి నిర్మించారు. అలాగే 20.5 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం జరగగా, రెండింటిని నేతలిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊరంతా ఒక్కటై, అభిమాన నేతలకు ఘన స్వాగతం పలికారు. ఎంపీ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ పెదపట్టపుపాలెం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. గ్రామ పెద్దలు అడిగిన వెంటనే 20 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించాను. ఈరోజు బ్రిడ్జిని చూస్తుంటే, స్థానికులకు ఎంతో మేలు చేశానన్న సంతోషం ఎక్కువగా కలుగుతోంది. ఎంపీ లాండ్స్ ద్వారా నియోజకవర్గానికి 1.35 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు పేదలంటే తపన. వారికి మేలు చేయడానికి రోజుకు 20 గంటలు కష్టపడుతున్నారు. అమరావతి నిర్మాణం గురించి ప్రపంచ స్థాయిలో చర్చ జరుగుతోంది. రాబోయే మూడేళ్లలో మనకు ఇంకా మంచి రోజులు రాబోతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిస్వార్థమైన ప్రజా సేవకుడు. పట్టుదలతో ముఖ్యమంత్రిని మంత్రులను ఒప్పించి నిధులు తీసుకురావడంలో దిట్ట. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే కావడం మీ అదృష్టం. రెండేళ్ల నుంచి చూస్తున్నాను... అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం మీ కళ్ళముందు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరంతా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూఎంపీ వేమిరెడ్డి దాతృత్వం, మంచి మనసు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నియోజకవర్గంలో ఎంతోమంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు ఇచ్చారు. అనేక గ్రామాలలో వాటర్



ప్లాంట్ లు ఏర్పాటు చేశారు. కృష్ణాపురం వద్ద బ్రిడ్జికి 40 లక్షలు మంజూరు చేశారు. ఏది అడిగినా కాదనకుండా సహాయం చేసే మంచి మనసున్న వ్యక్తి ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పెద్దపట్టపుపాలెం గ్రామం బాగా అభివృద్ధి చెందింది. పల్లె పండుగ ద్వారా 60 లక్షలతో సిసి రోడ్లు వేయించాం. 38 లక్షల పంచాయతీ, మండల పరిషత్ నిధులతో 17 పనులు చేపట్టడం జరిగింది. చెరువుకు నీరు వచ్చే ఎలికేరు కాలువను అభివృద్ధి చేశాం. సంక్షేమం విషయానికి వస్తే... మత్స్యకార భరోసా ద్వారా 884 మందికి 1.8 కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా 437 మందికి 87.5 లక్షలు, ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా 15 మంది, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా 25 మందికి 20 లక్షలు అందజేయడం జరిగింది. ఈ మంచి పనులన్నీ ప్రజలు గుర్తుంచుకోవాలని, రాబోయే ఎన్నికల్లో 12 పంచాయతీలను గెలుచుకునేలా కష్టపడాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తూపిలి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల వాసు, స్థానిక నాయకులు ప్రళయకావేరి రామమూర్తి, ఊటుకూరి రాంబాబు, పుల్లా వెంకట్ రెడ్డి, వెయ్యాల అశోక్, గ్రామ కాపులు, పెద్దలు పాల్గొన్నారు.

# నాటి త్యాగధనుల పోరాటం వలననే నేడు స్వేచ్ఛవాయువులు పీలుస్తున్నాం

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**

గిద్దలూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, జాతీయ భావాలను ప్రతిబింబించే సాంస్కృతిక నృత్యాలు, కార్యక్రమాలను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తిలకించారు. విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు . వారి త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపాలి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు - కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర ర్యాలీ





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 15**

స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ వన్ స్థానంలో నిలపాలనే సంకల్పంతో అందరూ కలిసి పనిచేయాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని అద్దంకి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ వరకు కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర్యశీ వచ్చి 80 సంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన "తిరంగా యాత్ర" ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒడా చైర్మన్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, ప్రజలు పాల్గొన్నారు. 900 అడుగుల జాతీయ జెండా తో కూటమి పార్టీ నాయకులు విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అని తెలిపారు. జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి ప్రతీక మాత్రమే కాకుండా, మన ఆత్మగౌరవానికి ప్రతిబింబం, ఐక్యతకు చిహ్నం, భవిష్యత్‌కు మార్గదర్శకమని అన్నారు. ఎన్నో దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ రంగంలో బాధ్యతగా పనిచేయడమే దేశ నిర్మాణంలో భాగమని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యంతో ఆవిష్కరణలు చేయాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని, మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుని సాధికారత సాధించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు పరస్పరం అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కందుకూరు డీఎస్పీ, సీఐలకు విశిష్ట సేవా పురస్కారం

-శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతిభకు గుర్తింపు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ, ప్రకాశం జిల్లా ఒంగోలులోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలు ఉత్సవ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజారక్షణలో విశేష ప్రతిభ కనబరిచిన కందుకూరు డీఎస్పీ బాలసుబ్రమణ్యం, సీఐ షేక్ అన్వర్ బాషాలకు విశిష్ట సేవా పురస్కారాలు లభించాయి. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, జిల్లా ఎస్పీ ఎ.ఆర్. విష్ణువర్ధన్ రాజు చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్ రాజాబాబు సమక్షంలో డీఎస్పీ బాలసుబ్రమణ్యం, సీఐ షేక్ అన్వర్ బాషాలు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కందుకూరు సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం వంటి అంశాల్లో అధికారులు చూపిన ప్రతిభకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజల భద్రత పట్ల బాధ్యత, పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించేలా సేవలందించినందుకు డీఎస్పీ బాలసుబ్రమణ్యం, సీఐ షేక్ అన్వర్ బాషాలను అధికారులు అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి ప్రత్యేక సందర్భంలో ఈ గౌరవం అందుకోవడం పట్ల కందుకూరు ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఇరువురికి అభినందనలు తెలిపారు.

## శ్రీ సంస్కృతి స్కూలులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

పట్టణంలోని గుర్రంవారిపాలెం లో ఉన్న శ్రీ సంస్కృతి స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా దేశభక్తి ఉత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకకు పాఠశాల చైర్మన్ కొంకా చంద్రశేఖర్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ పాలన నుండి విముక్తి లభించింది. అయితే ఈ స్వాతంత్రం మనకు ఒక్క రోజులో రాలేదు, ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు,పోరాటాలు జైలు జీవితాలు మరియు ప్రాణత్యాగాల ఫలితంగా మనం ఈరోజు స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నాం. స్వాతంత్రం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందడం మాత్రమే కాదు స్వేచ్ఛను బాధ్యతతో ఉపయోగించడం కూడా నిజమైన స్వాతంత్రానికి అర్థం అని చెప్పారు.అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు నృత్యాలు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు, పిరమిడ్ విన్యాసాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహావీరుల త్యాగాలను వక్తలు తమ ప్రసంగాలలో స్మరించుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొంకా చంద్రశేఖర్, ప్రిన్సిపల్ హరి, వైస్ ప్రిన్సిపల్ శోభారాణి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

### -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -కందుకూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

అమరవీరుల త్యాగాలు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి, వైద్యులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆసుపత్రిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే పిలుపుమేరకు, కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు అనుమాలశెట్టి శ్యామ్, ఆసుపత్రి అభివృద్ధికి 3 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యేగా చేతుల మీదుగా అందించారు. అనంతరం కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే. అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అంటే కేవలం పరాయి పాలన



నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదు. ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం, మెరుగైన భవిష్యత్తు కల్పించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు...:** అంతకుముందు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలమాల వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, ముప్పల భూషయ్య, శిగా తిరుపాలు, వంకాయలపాటి మీనాకుమారి , పార్లమెంట్ పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, టీడీపీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, రాష్ట్ర నాయకులు షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర , పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, గొంది నరసింగరావు, షేక్ మున్నా, పువ్వాడి మౌనిక, చుండూరి శ్రీను, ముప్పవరపు వేణు, షేక్ అహ్మద్ బాషా, వెంకటకృష్ణ, గుమ్మా శివ, మచ్చా మనోహర్, భవనాసి వెంకటేశ్వర్లు తదితరులు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆది ఆంధ్ర కాలనీలో ఇంటింటికి ఇంటూరి

-మున్సిపల్ ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడిస్తాం





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

ఎవరి ప్రభుత్వంలో కందుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాన్ని పట్టణంలోని ఆదిఆంధ్ర కాలనీలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో కందుకూరు అభివృద్ధి గురించి ఎప్పుడైనా పట్టించుకున్నారా ? మున్సిపాలిటీ అభివృద్ధికి 20 కోట్లు ఇస్తామని ప్రకటించిన జగన్ కనీసం రెండు కోట్లు కూడా ఇవ్వలేదు. ఒక డివైడర్ కట్టి, నాలుగు లైట్లు వేయడమే అభివృద్ధా.. అని మాట్లాడుతున్నారు. మున్సిపాలిటీకి 12 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకుండా కోర్టులో కేసులు వేయించి, అభివృద్ధిని అడ్డుకున్నది మీరు. గత ఐదేళ్లలో ఏమీ చేయకుండా, ఇప్పుడు మాట్లాడతారా ? అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు మీకు ఉందా ? అని ప్రశ్నించారు. చంద్రబాబు హామీ ఇచ్చిన విధంగా ఏడాదిన్నరలో 20 కోట్లు కందుకూరుకు ఇచ్చారు. ఆ పనులన్నీ వేగంగా జరుగుతూ, నాలుగైదు నెలల్లో కార్యరూపం దాల్చబోతున్నాయి. ఇదీ మా చిత్తశుద్ధి. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంటే, మీ కళ్ళు చూడలేకపోతున్నాయి అని అన్నారు. మీ అందరికీ శుభవార్త. కొత్త పింఛన్లను త్వరలోనే మంజూరు చేయబోతున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇస్తాం. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ, పేదల గురించి ఆలోచిస్తున్నది కూటమి ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. ఆదిఆంధ్ర కాలనీలో స్మశాన అభివృద్ధికి 17 లక్షలు ఖర్చు చేస్తున్నాం. ఇంకా లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇస్తున్నాను. క్లబ్ నుంచి జాతీయ రహదారి వరకు వెడల్పైన లింకు రోడ్డు కూడా త్వరలో నిర్మిస్తాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంతకుముందు రెండేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ఇంటింటికి తిరిగి వివరిస్తూ ఆయన కరపత్రాలు అందజేశారు. కోర్టు కేసులతో కందుకూరు అభివృద్ధిని అడ్డుకున్న వైసీపీ నేతలకు, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, వార్డు అధ్యక్షులు పర్సు నాగేశ్వరరావు, కాలనీ నేతలు చేవూరి రమేష్, ఉచ్చులూరి నిరంజన్, చదలవాడ సురేంద్ర, పర్సు కోటయ్య, వంకాయలపాటి కోటేశ్వరరావు, అత్యాల నిరంజన్, చదలవాడ దశరథ, దావీదు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, ప్రధాన కార్యదర్శి దూదిపల్లి అఖిల, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడ మౌనిక, మాజీ కౌన్సిలర్ మహర్షి శ్రీను, రాయపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న దివి రవీంద్రనాథ్





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సింగరాయకొండ లోని ఇండియన్ డిల్లీ పబ్లిక్ స్కూల్ నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇండియన్ డిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన దివి రవీంద్రనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనం అని , ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం అనే స్వేచ్ఛ వాయువులు లభించాయని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీసుకెళ్లడం కోసం పౌరులందరూ బాధ్యతగా భావించాలని విద్యార్థినీ , విద్యార్థులకు సూచించారు. విద్యతోపాటు నైతిక విలువలు , సామాజిక బాధ్యత గుర్తెరిగేలా విద్యా విధానం ఉండాలని ఇండియన్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి రవీంద్రనాథ్ సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడలు నందు జిల్లా , రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ , విద్యార్థులకు రవీంద్రనాథ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ పి రాంబాబు , డైరెక్టర్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు , ప్రిన్సిపాల్ దిల్ నాసిన్ , అసోసియేట్ డైరెక్టర్ కె బసివిరెడ్డి , మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ వి జి కే మూర్తి , మలినేని ఇంజనీరింగ్ కాలేజ్ ఏవో వెంకటేశ్వర్లు , విద్యార్థినీ, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కొమరోలులో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించిన అధికారులు ప్రజా ప్రతినిధులు





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15**

భారత 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కొమరోలు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కొమరోలు లోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సహకార సంఘం చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను వివరించారు. ఆ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నేతలు వీరం రెడ్డి శంకర్ రెడ్డి, వీరం రెడ్డి శివరామిరెడ్డి, పులకుర్తి వెంకటేశ్వర్లు, కొమరోలు మాజీ వార్డు మెంబర్ షేక్ సుభాని, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్,హెడ్ కానిస్టేబుల్ నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి ఉపన్యసించారు ఆ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఆ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు. ట్రాన్స్కో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఉపనిసించారు అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అసిస్టెంట్ ఇంజనీర్ ఎం శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఆ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వెలుగు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఆ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ బంధుగుల నారాయణమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంధుగుల వెంకటసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రేవతి, ఎస్ ఎల్ వి సొసైటీ వైస్ చైర్మన్ బంధుగుల వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కొమరోలు అల్లినగరం ల లోని బీసీ ఎస్సీ బాలురు, బాలికల హాస్టల్లలో వార్డెన్లు కొండయ్య,రోజా, రామచంద్ర రెడ్డి శ్రీనివాసులు ఆవిష్కరించి విద్యార్థులకు సీట్లు పంపిణీ చేశారు. ఇక మండలంలోని విద్యాసంస్థలలో స్వర్ణ గ్రామ కార్యాలయాలలో, అంగన్వాడి కేంద్రాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## యశస్విని వైద్యశాల నందు ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెన్ పవర్ ,కంభం ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కంభం యశస్విని వైద్యశాల నందు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ షర్మిల మేనేజింగ్ డైరెక్టర్ దండు విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం డాక్టర్లు మరియు సిబ్బంది చేత దేశభక్తి గీతాలాపన చేశారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను వారి సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు బాగా స్వామ్యం కావాలని కోరారు. అనంతరం వైద్యశాలలో ఉన్న రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమోద్ కుమార్. డాక్టర్ జోష్ణ ప్రత్యూష వైద్యశాల సిబ్బంది గోన ప్రసాదు ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

# 100 అడుగుల జాతీయ జెండాతో సిద్ధార్థ విద్యార్థుల ర్యాలీ





**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 15**

మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటేలా సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు సుమారు 100 అడుగుల భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతబూనిన త్రివర్ణ పతాకాలు, భారీ జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టడంతో మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' వంటి నినాదాలతో విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు సాగడంతో ప్రధాన వీధులు మార్మోగాయి. విద్యార్థుల ర్యాలీని చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చిన్నారులను అభినందించారు. ర్యాలీ అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులు, ప్రజలను అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం ప్రాధాన్యత, దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి అవగాహన కల్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని వివరించారు. సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాల ఫలితంగానే నేడు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. వారి త్యాగాలను కేవలం స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాత్రమే కాకుండా ప్రతిరోజూ గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తిని అలవర్చుకుని భవిష్యత్తులో దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థులు దేశం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ ప్రతిభను వినియోగించాలని శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. పాఠశాలలో నిర్వహించిన వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను మరింతగా పెంపొందించేలా సాగాయి. భారీ జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ మండల కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తహసీల్ మల్లిఖార్జున్ నాయుడు, ఎంపీడీవో మరియదాస్, ఎంఈవో వెంకట భాస్కర్ రావు, ఎంపీపీ కందుల వెంకటయ్య, టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్, మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, శనగ నారాయణ రెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉప్పల హనుమంతు, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, మేడికొండ లక్ష్మణ్, సామ్రాట్, చిరదల రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శివ సాయి స్కూల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక శివసాయి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ ఓ. శివరామయ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటలు పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్ కెమిస్ట్రీ పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సకాలు

**కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన ఆ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు ప్రభాకర్.**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15.**

ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులకు కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు ప్రభాకర్ శనివారం నగదు బహుమతులు అందించి అభినందించారు. గత ఫిబ్రవరి మార్చిలో నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో కెమిస్ట్రీ సబ్జెక్టులో బైపీసీలో పి అనూష 85 మార్కులు, పి మౌనిక 85 మార్కులు, సిహెచ్ జైష్ణవి 84 మార్కులు, పి కరిష్మా83 మార్కులు. సాధించగా, ఎంపీసీలో ఏ స్రవంతి 85 మార్కులు, జె సుప్రియ 84 మార్కులు, జే వైష్ణవి 83 మార్కులు, కే మౌనిక 83 మార్కులు సాధించారు. కెమిస్ట్రీ సబ్జెక్టులో మంచి మార్కులు సాధించి కళాశాలకు, కెమిస్ట్ సబ్జెక్టు బోధించిన ప్రభాకర్కు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టిన ఎనిమిది మంది విద్యార్థులకు కెమిస్ట్రీ లెక్చరర్ ప్రభాకర్ తన సొంత డబ్బుతో ఒక్కొక్కరికి 1,116 చొప్పున ఆ కళాశాలలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు అందించి అభినందించారు. తమ ప్రతిభను గుర్తించి తమకు నవదు బహుమతులు అందించి అభినందించిన కెమిస్ట్రీ అధ్యాపకులు ప్రభాకర్ కు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## అల్లినగరం హై స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్ఎంసి చైర్మన్ స్వర్ణ ప్రవీణ్.**

**పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సవ బహుమతులు అందజేసిన దాతలు.**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15.**

కొమరోలు మండలం అల్లినగరంలో గల మునుగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం భారత 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ అధ్యక్షత వహించగా, ఎస్ఎంసి చైర్మన్ స్వర్ణ ప్రవీణ్, ఆ గ్రామ మాజీ సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపీటీసీ సభ్యులు జాజం వెంకటరమణ, ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత రామస్వామి, గ్రామ పెద్దలు షేక్ సత్తార్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా జాతీయ జెండాను ఎస్ఎంసి చైర్మన్ స్వర్ణ ప్రవీణ్ ఆవిష్కరించగా, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ విద్యార్థులకు వివరించారు. కాగా గత మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల స్థాయిలో వరుస 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల స్థలదాత స్వర్గీయ మునుగునూరు వెంకటసుబ్బయ్య కుమారులు లోకరక్ష గుప్తా నారాయణ గుప్తా 10,116 రూపాయలు ప్రోత్సాహక బహుమతులుగా ప్రకటించి నగదు ప్రోత్సకాలను విద్యార్థులకు అందించాలని కోరుతూ లోక రక్ష గుప్త, నారాయణ గుప్తా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజకు పంపించారు, వారి కోరిక మేరకు భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల కోసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన ఆమానుల్లాకు 5000 రూపాయలు, ద్వితీయ ర్యాంకు సాధించిన ఎస్ అంకితకు 3000 రూపాయలు తృతీయ ర్యాంకు సాధించిన రాణి కి 2,116 రూపాయలు నగదు బహుమతులను స్థలదాత స్వర్గీయ వెంకటసుబ్బయ్య కుమార్తె సావిత్రి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కాగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ కరంగా 10,000 రూపాయలు అందజేస్తామని అప్పట్లో ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు ఆమె భర్త వెంకటేశ్వర్లు ప్రకటించగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బంగారు రత్నాలు ప్రథమ ర్యాంకు సాధించిన అమానుల్లాకు 5000 రూపాయలు, ద్వితీయ ర్యాంకు సాధించిన అంకితకు ?3,000, తృతీయ ర్యాంకు సాధించిన రాణి కి 2000 రూపాయలు నగదు ప్రోత్సాహకాలను బంగారు రత్నాలు అందించి అభినందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు అందించే అభినందించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రాజు, హరి కుమార చౌదరి, చంద్రమోహన్, శివరాం, కృష్ణమూర్తి ఆదిలక్ష్మి శ్రీనివాసులు, బోధ నేతల సిబ్బంది పకీరయ్య, అశ్విని దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అలరించిన ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల భారీ జాతీయ జెండా ర్యాలీ**







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

స్థానిక బి ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం కందుకూరు పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన భారీ జాతీయ జెండా ర్యాలీ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండా ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మువ్వన్నెల జెండాను చేతిలో పట్టుకుని, దేశభక్తి నినాదాలతో పురవీధుల్లో ఉత్సాహంగా ఊరేగిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులకు స్వయంగా కరచాలనం చేస్తూ, వారి దేశభక్తిని పేరుపేరునా కొనియాడారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ అలవరచుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేద్ర బాబు తో పాటూ.. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివి.

**జాతీయ జెండాను ఆవిష్కరించి ఉపన్యసించిన మెడికల్ ఆఫీసర్ వై శాంతి.**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటిన మెడికల్ ఆఫీసర్ శాంతి, సిబ్బంది.**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ వై. శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టేందుకు ఎందరో స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలను సైతం త్యాగాలు చేశారని అలాంటి మహనీయుల సేవలను వారి త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో నడవవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని ఆమె పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింసాయుత పద్ధతిలో ఆంగ్లేలతో పోరాడి భారతదేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టి ఎందుకు కృషి చేశారని అంటూ స్వాతంత్ర సమరయోధులకు ఆమె నివాళులర్పించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తూ పోషించాలని సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ ఆవులయ్య హెచ్ వి సౌజన్య ఫార్మసిస్ట్ రమేష్ స్టాఫ్ నర్సులు హసీనా ప్రభావతి సుకన్య వీడియో గ్రాఫర్ నాగరాజు ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది ఇస్మాయిల్, వినోద తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.. జనగణమన నినాదంతో కళాశాల ప్రాంగణం మార్మోగింది.. దేశభక్తి సందేశాలతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల ఆరంభంలో కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ముఖ్య అతిథి, కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్‌కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు, అతిథులందరూ ఒకే స్వరంతో జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశభక్తి ప్రతి విద్యార్థి వ్యక్తిత్వంలో భాగం కావాలని, విద్యతో సంపాదించిన విజ్ఞానం, నైపుణ్యాలను దేశాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. స్వాతంత్ర్యం మహనీయుల త్యాగఫలితమని, దానిని పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. కళాశాలలోని వివిధ క్లబ్‌లు, ఇగ్నైట్ సొల్యూషన్స్, ఐ-స్పేషియల్, జెల్లో మీడియా సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. "దేశాన్ని ప్రేమించండి.. దేశం కోసం పనిచేయండి" అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిజాయితీ, సామాజిక బాధ్యతతో విద్యార్థులు ముందుకు సాగి, విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశ ప్రగతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం యూనివర్సిటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల విద్యార్థులతో పాటు కోడింగ్ కాంటెస్ట్, ఎకో ది లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టాక్ ఇన్ ఏ టిక్' పోటీల విజేతలకు డా. కె. విజయ్ శ్రీనివాస్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా కదిరి బాబురావు విద్యాసంస్థలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 15**

సియస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సెక్రటరీ కరెస్పాండంట్, కదిరి పార్ధసారధి, కళాశాల డీన్ డాక్టర్ కె. మోషే కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్ధసారధి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మనకు ఆగస్టు 15 వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. సంకల్పంతో దేశం నాకు ఏం చేసిందని కాదు దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించుకొని విద్యార్థులు బాగా చదువుకొని దేశానికీ ఉపయోగపడని కోరారు. ఈ కార్యక్రమం లో కె వి ఎన్ ఎల్ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు, కొట్టే శ్రీను, స్కూల్ చైర్మన్ మస్తాన్ రెడ్డి, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బోడె ప్రసాద్, ఉపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, తికణం బాబురావు, మామిడాల కిషోర్, షేక్ నాయబ్ రసూల్, ఇరగని మాధవరావు, నున్నా నారాయణ, పాశం సురేష్, జలాల్, తికణం లక్ష్మి నారాయణ, శంకరశెట్టి సుబ్బయ్య, మునగల వెంకటేశ్వర్లు, కదిరి ప్రసాద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ శర్మ కళాశాలలో రక్తదానం పై వ్యాసరచన పోటీలు

**- ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 15**

ఒంగోలు సి ఎస్ ఆర్ శర్మ కళాశాలలో 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, కళాశాల మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, సెక్రటరీ కరస్పాండెంట్ కరవది రాఘవ రావు, ట్రెజరర్ ఓరుగంటి నరసింహ శాస్త్రి, పాలకవర్గ సభ్యులు యడవల్లి రామకృష్ణ, పి వి రమణయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొని తొలుత స్వామి వివేకానంద విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులను దేశభక్తి ఆదర్శ భావాలు కలిగిన వారుగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన అధ్యాపకుల పైన ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా రక్తదానం పై నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులను సర్టిఫికెట్లను అందజేశారు. సి ఎస్ ఆర్ శర్మ విద్యాలయ ప్రిన్సిపాల్ దిగ్విజయ్, మనోజ్ఞ కుమార్, గాయత్రి, ఎం వి ఎస్ శాస్త్రి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సి ఎస్ ఆర్ శర్మ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు మహనీయుల వేషధారణలో అలరించారు.



# వాడ వాడల రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

# నాటి త్యాగ లను స్మరించుకోవాలి

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**

గిద్దలూరు పట్టణంలో వాడ వాడల తివర్ణ పతాకలు రెప రెపలాడాయి , ప్రభుత్వ , ప్రయివేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ను ఎగురవేసి స్వాతంత్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం , మున్సిపల్ కార్యాలయం , మాజీసైనికుల కార్యాలయంలో శాసన సభ్యులు ముత్తుముల అశోక్. రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంకోసం నాడు తెల్లదొరల పాలనుంచి స్వాతంత్యం సాధించేందుకు ప్రాణాలను సైతం అర్పించిన త్యా గధనుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు , నాటిత్యాగాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకం కావాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. నేడు సామ్రాజ్య వాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి పొందిన చారితాత్మామైన రోజని,మాతృ భూమి కోసం తమ ధన మాన ప్రాణాలను త్యాగం చేసిన వారందరికీ ఘనమైన నివాళులు అర్పించే రోజన్నారు. భారత దేశం నేడు80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను జరుపుకుంటుంది అని ఈ ఏడాది వేడుకల ప్రధాన దీమ్ 150 సంవత్సరాల వందే మాతరం వీక్షిత్ భారత్ 2047 కోసం యువ శక్తి ప్రభుత్వ దార్శనికత కు అనుగుణం గా దీమ్ స్వాతంత్ర్య శతాబ్ది ని గుర్తు చేసుకుంటూ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం గా మారే విధంగా భారత దేశ ప్రయాణాన్ని గుర్తు చేస్తుందన్నారు.నేటి యువత ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు .అప్పుడే మన స్వాతంత్ర్య ఫలితాల ను



పొందగలుగుతామన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ ల 2047 విజన్ తో పని చేస్తూ సంక్షేమం అభివృద్ధి పారదర్శకంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలో నే ఏపీ ని నెంబర్ వన్ గా నిలబెట్టే కృషి జరిగుతోందన్నారు.గిద్దలూరు నియోజకవర్గ శీ లో అన్ని రంగాలలో అభివృద్ధి ని సాధిస్తూ ముందుకు సాగుతున్నామని అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ శీ లో అనేక అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని ప్రధానం గా కోట్లాది రూపాయల తో సి సి రోడ్లు



వేస్తున్నామని విద్య వైద్యం వివిధ రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎన్ని ఒడి దుడుకులు ఉన్నా అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను పురస్కరించుకుని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ల్లో ఘనంగా వేడుకల ను నిర్వహించారు. దేశభక్తి ఉప్పొంగేలా నృత్య ప్రదర్శనలు వివిధ విన్యాసాల ను విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. అటవీ శాఖ కార్యాలయం లో డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## శ్రీ చైతన్య విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

పట్టణంలోని అరవై అడుగుల రోడ్డులోని శ్రీ చైతన్య విద్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ కె వి పి సాయిబాబా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని దానిని కాపాడు కోవలసిన బాధ్యత యువత భుజస్కంధాలపై వుందన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తన్నీరుమల్లిఖార్జునరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతకాన్ని ఎగురవేసి విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తిని ప్రబోధించారు. ఎందరో దేశభక్తుల త్యాగ ఫలాలను గుర్తుచేసుకొని ఉత్తమ పౌరులుగా తల్లితండ్రులకు గురువులకు దేశానికి పేరు ప్రతిష్ఠలు పెంచాలని పిలుపునిచ్చారు. మరో అతిదిగా విచ్చేసిన నారాయణం రాధాకృష్ణమాచార్యులు విజ్ఞానం తోపాటు జ్ఞానాన్ని సముపార్జించి విద్యార్థులు అన్నిరంగాలలో రాణించాలని, స్వాతంత్ర్యదినోత్సవం ఒకవేడుక కాదని మహనీయుల త్యాగాలను ముందుతరాలకు అందించే వారధి అని వివిధ రంగాల్లో రాణించి వారి త్యాగ ఫలాలను సమాజానికి పంచాలని పిల్లలకు విజ్ఞప్తి చేశారు. దేశభక్తిని ప్రబోధించే అంశాలను పాఠ్యాంశాలుగా చేరిస్తే సమాజానికి మరింత మేలు జరుగు తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభకనపరచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఆంగ్లోపాధ్యాయులు హర్ష వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సరితా కుమారి, సీనియర్ ఉపాధ్యాయులు మస్తానయ్య ,వీరాంజనేయులు, శివకృష్ణ, లావణ్య, సనోవర్, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగార్జున పబ్లిక్ స్కూల్, కందుకూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, జాతీయ స్ఫూర్తి ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి సందేశాలను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వి. షాలిని రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనేది కేవలం వేడుక చేసుకునే రోజు మాత్రమే కాదని, దేశం పట్ల బాధ్యతను గుర్తుచేసే మహత్తరమైన రోజని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని అలవర్చుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థులు విద్యలోనూ, జీవితంలోనూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఆధునిక విద్యతో పాటు దేశభక్తి, విలువలు, సామాజిక బాధ్యతలను విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి. శివ కుమార్ యాజమాన్యం వి. మర్రెడ్డి, కె. శ్రీనివాసరావు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనలు, దేశభక్తి కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## వీరేపల్లి మోడల్ స్కూలులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఉలవపాడు, పెన్ పవర్, ఆగస్టు 15**

ఏపీ మోడల్ స్కూల్, వీరేపల్లి నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ తాటితోటి ప్రభాకరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జెండాను ఆవిష్కరించి, ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువుతోపాటు దేశభక్తితో మెలగాలని, దేశ అభ్యున్నతికి పాటుపడాలని తెలియజేశారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమైనదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊరూవాడా జాతీయ జెండా రెపరెపలు..

**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 15**

మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ గీతాలాపనతో ఆయా ప్రాంతాలు మార్మోగగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో



జీవిస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఐక్యతను కాపాడుతూ అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా యువత విద్య, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రతిభకు పురస్కారాలు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, చిత్రలేఖనం తదితర వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లోనూ అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్ మల్లిఖార్జున్ నాయుడు, ఎంపీడీవో మరియదాస్, ఎంఈవో వెంకట భాస్కర్ రావు, ఎంపీపీ కందుల వెంకటయ్య,టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్, మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, శనగ నారాయణ రెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉప్పల హనుమంతు, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, మేడికొండ లక్ష్మణ్, సామ్రాట్, చిరదల రవి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొమరోలులోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పంచాయతీ పిడిఓ వై గీత





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15**

భారత 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరోలు లోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్ యండల గీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆ సందర్భంగా కార్యాలయ ఆవరణలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందని, ఆ కారణంగా నేడు ప్రజలు శాంతి సౌభాగ్యాలతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం భారత స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించారు. ఆ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సన్మానించి పండ్లు పంపిణీ చేసి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కొమరోలు 2,3 స్వర్ణ గ్రామ కార్యదర్శి ఓ ఆర్ జనార్ధన్ రెడ్డి మూడు స్వర్ణ గ్రామ కార్యాలయాల సిబ్బంది, కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు విశ్వరూప చారి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు పోత్సాహక నగదు అందజేత

## బసిరెడ్డిపాలెం హైస్కూలులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 15:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బసిరెడ్డిపాలెం స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా 2026 మార్చి లో పదవ తరగతిలో మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు దాతలు పోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి నాలుగు స్థానాలు సాధించిన ప్రేమ్ కుమార్, గీత, అక్షయ, దీక్షిత లకు ఒక్కరికి రూ:5,000/- ల బహుమతిని అనగా మొత్తంగా రూ:20,000/- లను కోర్సిపాటి మోహనార్జున రెడ్డి అందజేశారు. అదేవిధంగా భూమిరెడ్డి మల్లికార్జున రెడ్డి కూడా ఆ నలుగురు విద్యార్దులకు రూ:5000/-ల చొప్పున రూ:20,000లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఏడాది డివిజన్ ఫస్ట్ సాదించమని తెలిపారు. అలా వస్తే ప్రోత్సాహకం కింద రూ:50,009/- లు ఇస్తామని తెలియజేశారు. విద్యార్థులకు చదువు విలువను మోహనార్జున రెడ్డి చక్కగా తెలియజేశారు. భూమిరెడ్డి మల్లికార్జున రెడ్డి తరుపున వారి నాన్న పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించన ఆటలపోటీలలో విజేతలకు ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు. పెద్దలందరూ విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు పంపిణీ అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాలకొండారెడ్డి, పాఠశాల చైర్మన్ మల్యాద్రిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపులూరి వెంకటేశ్వర్లు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోధులకు వందనం.. మీ సేవలు మరువం





వలేటివారిపాలెం, పెన్ పవర్, ఆగస్టు 15:

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వలేటివారిపాలెం మండలంలో అత్యంత ఘనంగా జరిగాయి. మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్యశాల, పోలీస్ స్టేషన్ తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా అమ్మపాలెం, పోకూరు, పోలినేనిపాలెం, బడేవారిపాలెం, అయ్యవారివల్లి, చుండి తదితర గ్రామాల్లోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు.

**"పిల్లలకు స్వాతంత్ర్య చరిత్ర తెలియా"..:** ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెండావందనం అనంతరం ఎంపీపీ పొనుగోటి మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతి మాట్లాడారు.ఈ తరం పిల్లలకు అసలైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం విలువ తెలియాలంటే 1947 ఆగస్టు 15 కంటే వెనక్కు వెళ్లాలి. వందల ఏళ్లు పరాయి పాలనలో భారతావని కన్నీళ్లు పెట్టింది. తెల్లదొరలను తరిమికొట్టడానికి మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, నెహ్రూతో పాటు ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేశారు. అలాంటి యోధులకు మనం వందనం తెలియజేయాలి. వారి సేవలను మరువకూడదు" అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ కానిస్టేబుల్ గా రవి కొండలు ఎంపిక

## మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతులమీదుగా అవార్డు అందుకున్న కొమరోలు కానిస్టేబుల్ రవి కొండలు.

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15.**

కొమరోలు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రవి కొండలు ఉత్తమ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు.రవి కొండలును ఉత్తమ కానిస్టేబుల్ గా ఎంపిక చేయాలని కోరుతూ గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు సిఫారసు చేశారు.ఆ మేరకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు రవి కొండలును ఉత్తమ కానిస్టేబుల్‌గా ఎంపిక చేశారు.శనివారం మార్కాపురంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత రవికొండలుకు ఉత్తమ కానిస్టేబుల్‌గా అవార్డు అందజేసి అభినందిం



చారు. ఆ కార్యక్రమంలో పోలీసు ఉన్నత అధికారులు, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు,ఆర్డిఓ శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ కానిస్టేబుల్ గా ఎంపికై అవార్డు అందుకున్న రవి కొండలును, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య,స్థానిక ఎస్సై నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పోలీస్ కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు అభినందించారు. తాను ఉత్తమ కానిస్టేబుల్ గా అవార్డు పొందుటకు సహకరించిన కొమరోలు ఎస్ఐ నాగరాజుకు, గిద్దలూరు రూరల్ సీఐ రామ కోటయ్యకు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు రవికొండలు ధన్యవాదాలు తెలిపారు.

# నిబద్ధత గల నేత లాల్ జాన్ బాషా - ఎమ్మెల్యే దామచర్ల






**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 15**

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, గుంటూరు పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యులుగా లాల్ జాన్ బాషా పార్టీకి.. నిరుపేద ప్రజలకు చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, నిబద్ధత గల నేతగా చివరి కంటూ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పేర్కొన్నారు. లాల్ జాన్ బాషా 13వ వర్ధంతి సందర్భంగా శనివారం గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ రావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం తొలినాళ్లలోనే తెలుగుదేశం పార్టీలో చేరి నాయకుడిగా ఎదిగిన లాల్ జాన్ బాషా ఎన్టీఆర్ ఇచ్చిన భరోసాతో 1991 పార్లమెంటు ఎన్నికల్లో గుంటూరు నుంచి రాజకీయ దిగ్గజం ఆచార్య ఎన్జీ రంగాను ఓడించారని పేర్కొన్నారు. ఎంపీ మాగుంట మాట్లాడుతూ లాల్ జాన్ బాషా లోక్ సభ సభ్యులుగా.. రాజ్యసభ సభ్యులుగా పార్లమెంటు ఉభయ సభలలో రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. జాతీయ వక్ఫ్ బోర్డు జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గా కూడా ఆయన బాధ్యతలు నిర్వర్తించి వక్ఫ్ స్థలాల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ కఫీల్ బాషా, పఠాన్ హనీఫ్ ఖాన్, ఒంగోలు మాజీ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు షేక్ ఆరిఫా, ఒంగోలు షాదీఖానా కమిటీ ప్రెసిడెంట్ కాలేషా బాబు, పఠాన్ నాయబ్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాదినేని పల్లెలో సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ

### దాతల సహకారంతో విగ్రహం ఏర్పాటు చేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15**

భారత 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలం బాదినేని పల్లె గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ గ్రామానికి చెందిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, మండల ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి లొక్కు శరత్ బాబు దాతల సహకారంతో విగ్రహాన్ని కొనుగోలు చేసి ఆ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ తో పాటు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులిగోటి సుబ్బరాయుడు, గ్రామ పెద్దలు సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటుచేసి ఆవిష్కరించుటకు సహకరించిన శరత్ బాబును అభినందించారు. తాను చదువుకున్న పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయాలనే తన ఆశయాన్ని సఫలీకృతం చేసిన దాతలకు, గ్రామ పెద్దలకు శరత్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ జెండా డ్రస్సులు ఆకర్షణగా నిలిచిన చిన్నారి జొయానా రాజ్

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15**



కొమరోలు లోని పదానికి ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న ప్రభావతి, రాజు దంపతుల కుమార్తె శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండా రంగు డ్రెస్సులో పలువురిని ఆకర్షించింది. కొమరోలు లోని మండల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న జోయానరాజ్ కు తల్లిదండ్రులు జాతీయ జెండా రంగులతో నిండిన డ్రస్సులో అలంకరించి శనివారం పాఠశాలకు పంపించారు. జాతీయ జెండా డ్రస్సులో పాఠశాలకు వచ్చి, ఆకర్షణగా నిలిచిన జొయానా రాజ్ ను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు . అంతేకాక క్రీడా పోటీలలో రాణించిన ఆ చిన్నారికి పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఆ చిన్నారిని చూసిన మెడికల్ ఆఫీసర్ శాంతి, ఫార్మసిస్ట్ రమేష్, స్టాఫ్ నర్సులు హసీనా, సుకన్య, రేడియో గ్రాఫర్ నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి, సిబ్బంది ఇస్మాయిల్,వినోద తదితరులు అభినందించారు.

# ఘనంగా 80 వసంతాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి తేళ్ల శ్రీనివాసరావు





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 15**

సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, మాజీ జెడ్పిటిసి తేళ్ల శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ మక్కెన అంజయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తేళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య సామాజిక అవసరమని 13 ఎకరాల విస్తీర్ణంలో మండల పరిషత్ పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలు అభివృద్ధి పనులు చేయడానికి తమ పూర్వీకులు ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మొక్కల నాటడం తనకెంతో ఆనందదాయకమని వారు తెలిపారు. ప్రస్తుతం మండల పరిషత్ పాఠశాల ఆవరణకు ప్రహరీ గోడ మంజూరు కావడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలోనే ప్రహరీ గోడకు సంబంధించిన పనులు ప్రారంభం కాలు ఉన్నాయని, పాఠశాలలో మౌలిక సదుపాయాలలో ఏ లోటు ఉన్న తమకు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్ ఉపాధ్యాయులు బసవయ్య, తేళ్ల శ్రీహరిబాబు, గరివిడి మల్లికార్జునరావు, మక్కెన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15:**



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కందుకూరు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వాతంత్ర సమరయోధులు నిస్వార్థపరులు త్యాగధనుల పోరాట ఫలితమే భారతదేశంకు స్వాతంత్రం సిద్ధించిందని, స్వతంత్ర భారత దేశం 80వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న యావత్ భారత జాతికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వేచ్ఛ సౌభాతృత్వం,సమానత్వం సాధించిన దేశం ఈ 80 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భారతదేశ యువతరం దేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామి చేయటానికి కంకణాబద్ధులు అయ్యి స్వాతంత్ర సమరయోధులు కన్న కలలను నెరవేర్చుటకు ప్రయత్నించాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యువతరాన్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దుటకు ప్రోత్సహించారని విద్యారంగానికి అన్ని విధాలుగా చేయూతనిచ్చి అభివృద్ధి పరిచారని అన్నారు.వైద్య రంగాన్ని పేద ప్రజలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందే విధంగా దళిత, బడుగు,బలహీన వర్గాల, పేద ప్రజల పిల్లలు వైద్య విద్య అభ్యసించి డాక్టర్లు స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వ రంగంలో మెడికల్ కళాశాలలను తీసుకువచ్చి ప్రోత్సహించారు. కందుకూరు నియోజకవర్గం ప్రజల కలల ప్రాజెక్టు రామాయపట్నం పోర్టును వేగంగా నిర్మించారు. ఇండో సోలార్ లాంటి ప్రతిష్టాత్మక పరిశ్రమను తీసుకువచ్చి స్థానిక యువతకు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించారు. నియోజకవర్గంలో అభివృద్ధిని సంక్షేమాన్ని జోడు గుర్రాల లాగా ముందుకు నడిపాడని అన్నారు. స్వాతంత్రానంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించిన జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈసందర్భంగా మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు.కందుకూరు యోజకవర్గంలో ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు అందరూ సమిష్టిగా పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు,జిల్లా నాయకులు తోకల కొండయ్య, రాష్ట్ర నాయకులు గణేశం గంగిరెడ్డి, చీమల వెంకట రాజా, ఉప్పుటూరి నాగేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ముప్పవరపు కిషోర్, బద్దిపూడి జయరావు, రావులకొల్లు బ్రహ్మానందం, తల్లపనేని గోపి , యడ్ల మాధవరెడ్డి, షేక్ రహీం,మల్లెబోయిన శివకృష్ణ యాదవ్, జిల్లెలముడి కోటేశ్వరరావు, కోత్త మహేష్ చౌదరి, కరిముల్లా, మాధవ, శ్రీరామ కుమారస్వామి, శ్రీరామ చినమాల కొండయ్య, ఏసుదాసు, నక్కా .విజయ్ కుమార్, ప్రసన్న కుమార్, ముప్పరాజు శ్రీనివాసులు, దేవరకొండ ఆదిలక్ష్మి, షేక్ కరీమునిషా, తన్నీరు ధరణి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలం మన స్వాతంత్ర్యం

### టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్ట్ 15**

బ్రిటిష్ ముష్కరులతో పోరాడి ఎన్నో ఉద్యమాలు చేసి దేశ స్వాతంత్ర్యం కోసంప్రాణ త్యాగాలు చేసిన, ఎందరో అమర వీరుల త్యాగాల ఫలమే మన స్వాతంత్యమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలోజరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జెండా ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తెల్ల దొరల అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ఉప్పు సత్యగ్రహం, జలియన్ వాలా బాగ్ ఉద్యమం, దండి యాత్రలు, దేశ ప్రజలను ఐక్యం చేస్తూ ఉద్యమాలు చేపట్టి ప్రాణాలు కోల్పోయారని అన్నారు.అమరుల ఆశయాలను సాధించాలని వారిని స్మరించుకుంటూ,దేశ సమగ్రతకు పాటుపడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, యం సి హెచ్ మంత్రునాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి శ్రీనివాస్, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, కందుల నారాయణరెడ్డి, తోట మహేష్ నాయుడు,షేక్ మస్తాన్ వలి,పెరుమాళ్ళ,మల్లికార్జున ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు, మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్,సయ్యద్ అల్లమాలిక్,తదితరులు పాల్గొన్నారు.

# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

### -కందుకూరులో ఐదు పోస్టులు -ఎస్‌జీటీకి రూ.10 వేలు, స్కూల్ అసిస్టెంట్‌కు రూ.12,500 గౌరవ వేతనం

కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 15: కందుకూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.మొత్తం ఐదు పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వాటిలో ఎం.పీ.పీ.ఎస్ ఆనందపురం ఎస్‌జీటీ ఒక పోస్టు, జెడ్పీహెచ్‌ఎస్ పలుకూరులో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) ఒక పోస్టు, జెడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) ఒక పోస్టు, జెడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ స్కూల్ అసిస్టెంట్ (హిందీ) ఒక పోస్టు, కందుకూరు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ (ఉర్దూ) ఒక పోస్టు ఉన్నట్లు వెల్లడించారు.

**దరఖాస్తులకు గడువు......**

అర్హులైన అభ్యర్థులు 2026 ఆగస్టు 16 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు సంబంధిత కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ఎంపికైన అభ్యర్థుల నియామకం 2026 సెప్టెంబర్ 1 నుంచి 2027 ఏప్రిల్ 30 వరకు కొనసాగనున్నట్లు సమాచారం.

**నెలవారీ గౌరవ వేతనం....**

నియమితులయ్యే ఎస్‌జీటీకి నెలకు రూ.10,000, స్కూల్ అసిస్టెంట్‌కు నెలకు రూ.12,500 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నట్లు అధికారులు తెలిపారు. అర్హతలు, ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ తదితర వివరాలను సంబంధిత విద్యాశాఖ కార్యాలయంలో తెలుసుకో వచ్చని అధికారులు సూచించారు. బీఈడీ, టిటిసి, టెట్, స్థానికులకు ప్రాధా న్యత కలదు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులో దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉత్తమ లైన్మెన్‌గా గొడుగు

**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 15**

మండల కేంద్రమైన పుల్లలచెరువు లో విద్యుత్ శాఖ లైన్మెన్ గా పనిచేస్తున్న గొడుగు గురవయ్య ఉత్తమ లైన్మెన్ గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యుత్ శాఖలో గత కొన్నేళ్లుగా ఆయన అందించిన విశిష్టమైన సేవలకు గాను ఈ పురస్కారం దక్కింది. శనివారం నాడు జిల్లా కేంద్రమైన మార్కాపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యుత్ శాఖ జిల్లా ఎస్ సి సయ్యద్ అబ్దుల్ కరీం చేతుల మీదుగా గొడుగు గురవయ్య ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పులల చెరువు విద్యుత్ శాఖ ఏఈ కిషోర్ బాబు, మరియు విద్యుత్ శాఖ సిబ్బంది గురవయ్యకు అభినందనలు తెలిపారు. అలాగే మండలానికి చెందిన పలుశాఖల అధికారులు, సిబ్బంది, మరియు పలువురు నాయకులు గురవయ్య ను అభినందించారు.సమర్థవంతంగా పనిచేసి మున్ముందు కూడా ఇలాంటి అవార్డులు, ప్రశంశాపత్రాలు ఎన్నో అందుకోవాలని వారు ఆకాంక్షించారు.



# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు

### పాఠశాలకు ప్రింటర్, వాటర్ డిస్పెన్సర్ ను అందజేత





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 15**

మండలంలో 2026 లో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలువురు దాతలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన సిద్ధిక్ రెండవ స్థానం పొందిన సారె వైష్ణవి మూడవ స్థానంలో పి నిక్షిత. అను విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆంథోనీ కొండయ్యలు పదివేల రూపాయలు అలాగే మానవ హక్కుల సంఘం చైర్మన్ డాక్టర్ షేక్ గౌస్ 10000 పాఠశాల పూర్వ విద్యార్థి చట్టా తిరుపతయ్య 5000 రూపాయలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు ఈ బహుమతులను ఎంఈఓ ప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు అలాగే అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి ఐదు స్థానాలు సాధించిన విద్యార్థులకుగె నపుల శ్రీనివాసరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డిలు ఒక్కో విద్యార్థికి పదివేల రూపాయలు వంతెన 50,000 అందజేశారు పాఠశాలకు అవసరమైన ప్రింటర్ను మారం రెడ్డి అనిల్ కుమార్ వాటర్ డిస్పెన్సర్ ను మాదినేని లక్ష్మణరావు బహుకరించారు టూ కే రన్ లో మొదటి ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మీరావలి, యశస్విని లకు ఎస్ మాధవరెడ్డి 3000 రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా దాతలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒంగోలు వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు అలాగే సీఎస్ వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మండలంలోప్రథమ స్థానం సాధించిన చరణ్ తేజకు రామాపురం గ్రామానికి చెందిన కాశయ్య 25 వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిఅందజేశారు అలాగే ఆ పాఠశాల ఉపాధ్యాయుడు ఆవుల లక్ష్మణరావు చరణ్ తేజకు 10,000 రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా దాతలను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, తోడేటి గోపి ,మన్నేపల్లి శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్పందన విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**

రాచర్ల స్పందన విద్యాసంస్థలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలతో ఆకట్టుకున్నారు. అనంతరం రాచర్ల గ్రామంలో 100 అడుగుల భారీ జాతీయ జెండాతో సుమారు 1050 మంది విద్యార్థులతో దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ జెండాలను చేతబట్టి, దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో విద్యార్థులచే పిరమిడ్ విన్యాసాలు ప్రదర్శించగా అవి గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రీడా స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



# భారతజాతి ధీరత్వానికి జాతీయ పతాకమే ఒక నిదర్శనం

## 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పలువురు అధికారులు ప్రముఖులు

**సంతమాగులూరు, (బల్లికురవ) పెన్ పవర్, ఆగస్టు 15**

80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ జాతీయ జెండా ప్రత్యేకతను ఒక పండుగ వాతావరణంలా కొనసాగింది. బల్లికురవ మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయాల్లో క్లస్టర్ ఇంచార్జి మల్లినీడి గోవిందరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు, విద్యా వనరుల భవనంలో విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాజారావు, జాతీయ పథకాన్ని ఎగురవేసి, భారత జాతి ధీరత్వానికి సెల్యూట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో తాసిల్దార్ రవి నాయక్ , ఎస్ఐ నాగరాజు, ఎంపీడీవో కుసుమ కుమారి లు మాట్లాడుతూ 1947 జూలై 22న తెలుపు, ఆకుపచ్చ ,కాషాయం, రంగులతో, 24 ఆకులు కలిగిన ముదురు నీలం రంగు అశోక చక్రంతో రూపొందించిన జాతీయ జెండాను అధికారికంగా, భారతదేశం ఆమోదించటం జరిగిందన్నారు. కాషాయంలో త్యాగనిరతి, తెలుపులో సత్య శాంతులు , ఆకుపచ్చలో ప్రకృతి పట్ల నమ్మకం, వీటి మధ్య నీలి అశోక చక్రం ధర్మచక్రంలా నిరంతర గమనానికి గుర్తుగా మిగిలింది అన్నారు. సమగ్రతకు, సార్వభౌమత్వానికి, ప్రతీకగా, త్రివర్ణ పతాకం ఆగస్టు 15 శుభవేళ గగనవీధిలో సగర్వంగా గ్రామ, గ్రామాన రెపరెపలాడుతుందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, జాతీయ సమైక్యత అనే ఆదర్శాలను భావితరాలకు ఆచరణాత్మకంగా అందించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రోద్యమ యోధుల వీర గాథలను, వింటుంటే ప్రతి ఒక్కరి నరంలో దేశభక్తి భావం ఉప్పొంగాలన్నారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో తాసిల్దార్ రవి నాయక్ వ్యక్తిగతంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల అందజేశారు. ఈ వేడుకల్లో సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, డిప్యూటీ తాసిల్దారులు భాష, ప్రహర్ష, డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, పాల్గొన్నారు.





# కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ హై స్కూల్ లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15**

కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్ లలో శనివారం భారత 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మురళీమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అధ్యాపకులు విద్యార్థులకు దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, అల్లూరయ్య, కెమిస్ట్రీ అధ్యాపకులు ప్రభాకర్ తో పాటు పలువురు అధ్యాపకులు, గెస్ట్ ఫ్యాకల్టి అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆ పాఠశాల హెడ్మాస్టర్ శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా,ఎస్ఎంసి చైర్మన్ ఎస్ఎం సుభాని ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలోని విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. ఆ పాఠశాల ఎన్సిసి విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకర్షణీయంగా మారింది..ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ మహబూబ్ మృతి.

### సంతాపం వ్యక్తం చేసిన సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, ఎంపీటీసీ సుభాని తదితరులు



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 15**

కొమరోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ మహబూబ్ మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహబూబ్ శుక్రవారం సాయంత్రం గిద్దలూరులో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని శనివారం కొమరోల్లోని ఆయన నివాస గృహానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు మహబూబ్ మృతి చెందినట్లుగా తెలుసుకున్న కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు ఎంపీటీసీ సభ్యులు ఎస్ ఎం సుభాని తదితరులు మృతుడు మహబూబ్ ఇంటికి వెళ్లి ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఆ కార్యక్రమంలో కొమరోలు మాజీ వార్డు నెంబర్ షేక్ సుభాని పలువురు తెలుగుదేశం పార్టీ,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తివంతమైన పోలీస్ సేవలకు అత్యుత్తమ గుర్తింపు

### జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా 'ఉత్తమ సీఐ'గా రామకోటయ్యకు ప్రశంసా పత్రం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**

శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన ప్రతిభ, ప్రజలకు అందించిన నిరంతర సేవలకు గానూ గిద్దలూరు రూరల్ సీఐ జె. రామకోటయ్యకు ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత చేతుల మీదుగా ఆయన 'ఉత్తమ సీఐ'గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణలో సీఐ రామకోటయ్య చూపిన చొరవ, విధి నిర్వహణలో ఆయన కనబరిచిన సమర్థత, ప్రజల పట్ల చూపిన జవాబుదారీతనానికి ఈ వార్డు ఆయనను వరించింది. సీఐ రామకోటయ్యకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడం పట్ల గిద్దలూరు మండల ప్రజలు, తోటి పోలీస్ సిబ్బంది , పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఏపీఎం లక్ష్మీనారాయణకు అవార్డు

సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 15

సి.ఎస్.పురం మండల ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డు లభించింది. శనివారం జరిగిన కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ శివన్నారాయణ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు.మండలంలో మహిళా సంఘాల బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించినట్లు తెలిపారు. అవార్డు అందుకున్న లక్ష్మీనారాయణను అధికారులు, సిబ్బంది అభినందించారు.



# ప్రజాసేవలో ఉత్తమ సేవలందించినదుకే ఉత్తమ పురస్కారం

*కలెక్టర్ చేతులమీదుగా కమీషనర్ రమణబాబుకుఉత్తమ సేవా పురస్కారం*

*ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు*

*ఇదే కమీషనర్ రమణ బాబు స్టైల్ అందుకే ప్రజా హృదయాల్లో చోటు*

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**

గిద్దలూరు పురపాలక సంఘ కమిషనర్ ఈ.వి. రమణబాబు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరింస్తూ ప్రజల హృదయాల్లో స్థిర స్థానం పొందారు. మున్సిపల్ కార్యాలయం లో అనేక సంస్కరణలు చేపట్టి మున్సిపాలిటి అభివృద్ధి లో తనదైన శైలి తో ముందుకు సాగుతున్నారు.శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అనతికాలంలోనే అభివృద్ధి బాటపట్టించారు. నగర సుందరీకరణలో తనదైన శైలిలో తీర్చిదిద్దారు. గిద్దలూరులో కమిషనర్ రమణబాబు ప్రజలకు అందుబాటులో ఉంటూ, పురపాలక సంఘ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మెరుగైన సేవలు అందిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవను ప్రజాక్షేత్రంలో ఆయన పొందుతున్న సేవలు జిల్లా అధికారుల ను సైతం ఆకర్షించింది అందుకే రామణబాబుకు నేడు ఉత్తమ సేవాపురస్కారం కాలెక్టర్ విజయ సునీత చేతులమీదుగా పొందారు. ఏ జిల్లానుండో ఇక్కడకు ఉద్యోగం చేస్తూ ఇక్కడి ప్రజల హృదయాల్లో చోటు పొందటం విశేషం. ఉత్తమ పురస్కారం అందుకున్న కమీషనర్ రమణ బాబును శాసనసభ్యులు ముత్తుముల అశోకరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కృష్ణకిశోర్ రెడ్డి , అధికారులు, ప్రజలు అభినందిస్తున్నారు. ఆయన సేవలకు ప్రభుత్వం ఇదే గొప్ప గుర్తింపు అన్నారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూ అంకితభావంతో పనిచేస్తున్న రమణబాబు సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రశంసా పత్రంతో సత్కరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆయనకు మరిన్ని ఉన్నత పురస్కారాలు రావాలని ఆకాంక్షించారు.



# క్విజ్ పోటీల విజేతలకు నగదు పురస్కారం అందజేత



**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 15**

క్విజ్ పోటీ విజేతలకు శనివారం నాడు పులలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుమతులను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో 8,9,10 తరగతుల విద్యార్థులకు ఈజీ కాన్సెప్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు నిర్వాహకులు, పాఠశాల పూర్వ విద్యార్థి, ఉమ్మడివరం గ్రామస్తుడు నెమలిదిన్నె. బ్రహ్మారెడ్డి నగదు బహుమతులను, మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. మొదటి బహుమతిగా 20 వేల రూపాయలను "ఎం ఎన్ డి కే " విద్యార్థులు గెలుచుకోగా, ద్వితీయ బహుమతి 10 వేలు, తృతీయ బహుమతి 5 వేలను స్థానిక పీఎం శ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు. ఈజీ కాన్సెప్ట్స్ అనే సంస్థ ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలను అర్థం చేసుకునేలా తమ సంస్థ నిరంతరం కార్యకలాపాలను కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ముద్దా లక్ష్మీ నారాయణ, పాఠశాల చైర్మన్ కొలుకులూరి కిట్టయ్య, స్కూల్ బోధనా సిబ్బంది, మరియు విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

# గిరిధర శర్మకు ఉత్తమ సేవా పురస్కారం



**గిద్దలూరు (రాచర్ల) పెన్ పవర్ ఆగస్ట్ 15**

విధి నిర్వహణలో చూపిన చొరవ, చురుకుదనం, లక్ష్యాల సాధనలో చేసిన కృషిని గుర్తించి రాచర్ల మండల విద్యాధికారి-2 వారణాసి గిరిధర శర్మకు స్వాతంత్ర్య దినోత్సవ ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా అధికారులు ప్రకటించారు. ఆ మేరకు మార్కాపురం జిల్లా కేంద్రంలో ఎస్వీకెపి కళాశాల ప్రాంగణంలో శనివారం జరిగిన స్వాత్రంత్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న గిరిధర శర్మను పలువురు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు అభినందించారు.

# వాడవాడల 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## వంద మీటర్ల జాతీయ జెండాతో కళకళలాడిన ప్రభుత్వ పాఠశాల ఆవరణం





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 15**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంతమాగులూరు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలు రెపరెపలాడాయి. దేశభక్తి నినాదాలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. సంతమాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో పాఠశాల క్రీడా మైదానం నుంచి ప్రధాన వీధుల మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధాలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు కూడా బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, పూర్వ విద్యార్థులు, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మక్కెన బ్రహ్మయ్య, అట్లా మోహన్‌రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చేవూరి వాసిరెడ్డి, గడ్డం నాగిరెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఎనుగుర్ల ఎల్లమంద, కుర్ర అంజయ్య, గోరంట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. సంతమాగులూరు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జాతీయ జెండా ఆవిష్కరణ, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కే. రవిబాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో గెద్దల జ్యోతిర్మయి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నాగమల్లేశ్వరరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఇందిర కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 15**

స్థానిక ఇందిర కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వి.హెచ్.ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెన్న హనుమారెడ్డి దంపతులు ముఖ్య అతిథిలుగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సెల్యూట్ చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా వెన్న హనుమారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో, దేశభక్తితో ముందుకు సాగాలని సూచించారు. దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో వాతావరణం భక్తిపూరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, డిప్లమా ఇంచార్జ్ మాధవి, హెచ్ ఓ డి లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధితో గిరిజన మహిళల ఆర్థిక అభివృద్ధి

## టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్ట్ 15**




గిరిజన మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు, పురుషులు డ్రైవింగ్ లో నైపుణ్యంతో జీవన మార్గంలో స్థిరపడేందుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ శ్రీశైలం ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణను పూర్తి చేసుకున్న గిరిజన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు, శిక్షణ సర్టిఫికెట్లు, పురుషులకు డ్రైవింగ్ లైసెన్సులు, ఆయన శనివారం పంపిణి చేసారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప కార్యక్రమమని,గిరిజనుల అభివృద్ధి సంక్షేమం, తెలుగుదేశం హయాంలో నందమూరి తారక రామారావు చేపట్టారని అన్నారు., అటవీ ప్రాంతంలో నివసించే గిరిజనుల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో సురేష్ కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, నాయకులు మంత్రు నాయక్, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, తోట మహేష్ నాయుడు, వేగినాటి శ్రీనివాస్, షేక్ ఇస్మాయిల్, కందుల నారాయణరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి -టిడిపి నాయకులు






**సి.ఎస్.పురం,పెన్ పవర్, ఆగస్ట్ 15**

మండలంలోని ఉప్పలపాడు పాఠశాల, మండల రెవెన్యూ ఆఫీసు, గవర్నమెంట్ హై స్కూలు, ఎలిమెంట్ స్కూల్స్, మహాత్మా గాంధీ కస్తూర్బా స్కూల్, కోవిలంపాడు గ్రామపంచాయతీ, సిఎస్పురం గ్రామపంచాయతీ, ముళ్లపాడు ప్రాథమిక పాఠశాల తదితర ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు మరియు సి ఎస్ పురం మండల టీడీపీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం మండల టీడీపీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల టిడిపి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. స్వేచ్ఛను సాధించడం ఎంత ముఖ్యమో, సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతులు, మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం ద్వారా సమాజాన్ని మరింత అభివృది చేయుటకు కృషి చేస్తుందన్నారు స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చేలా దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, యన్ సి మాలకొండయ్య, నీటి సంఘం డైరెక్టర్ తోట నారాయణ, అట్లూరి రామకృష్ణంరాజు, సంస్కృతిక విభాగం అధ్యక్షులు వడ్లమాని నారాయణ చారి, రుసుం ఖాజా కోవిలంపాడులో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, ముండ్లపాడు లో గజ్జల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నెమలిగుండ్ల రంగని సేవలో మాజి ఎమ్మెల్యే అన్నా తనయుడు కృష్ణచైతన్య





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**

గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలంలోని జె.పి.చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారిని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య శనివారం నెమలి గుండ్ల రంగస్వామిని వారిని దర్శించుకున్నారు. శ్రీ నెమలిగుండం పుష్కరిణిలో పవిత్ర జలాలను తలపై చల్లుకుని,తమ ఇంటి వేలుపు,తమ ఆరాధ్యదైవమైన శ్రీనెమలిగుండ్ల రంగనాయకస్వామి వారి మూల విరాట్ (స్వయంభువు)ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోర్కెలను తీర్చే రంగనాయకస్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న చర్యలు - ఎస్సై నాగమల్లేశ్వరరావు

**జంక్షన్ల వద్ద వాహన చోదరులకు ముందుగానే అప్రమత్త సందేశం**






**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 15**

సంతమాగులూరు పోలీస్ ఎస్సై నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అద్దంకి--నార్కెట్పల్లి ప్రధాన రహదారిపై ఎల్చూరు, కొమ్మాలపాడు,పుట్టవారిపాలెం అడ్డరోడ్డు, కామేపల్లి, వెల్లలచెరువు ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక రోడ్డు భద్రతా చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారిపై ముందుగా జంక్షన్ మరియు గ్రామం ఉన్న ప్రాంతాల్లో వాహన చోదరులు వేగాన్ని నియంత్రించి, ముందుగానే అప్రమత్తం చేసే విధంగా "ముందు జంక్షన్ ఉంది -- నిదానంగా వెళ్లండి" అనే హెచ్చరిక సందేశాన్ని రోడ్డుపై స్పష్టంగా రాయించడం జరిగింది. ఏదైనా జంక్షన్‌కు చేరుకునే ముందే వాహనదారుల దృష్టికి ఈ సందేశం వచ్చేలా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా అద్దంకి--నార్కెట్పల్లి రహదారి మీద నిత్యం అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతున్న నేపథ్యంలో, జంక్షన్ల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించడం, ముందుగా వస్తున్న వాహనాలను గమనించడం, అవసరమైనప్పుడు బ్రేకులు వేయడానికి తగినంత దూరం ఉంచడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు. వాహనదారులు జంక్షన్ల వద్ద ముఖ్యంగా వేగాన్ని తగ్గించాలి. రహదారిపై ఉన్న హెచ్చరిక సూచనలను తప్పనిసరిగా పాటించి , ముందుగా వస్తున్న వాహనాలను గమనించి మాత్రమే జంక్షన్ల వద్ద ఓవర్ టేకింగ్‌కి దూరంగా ఉండాలి. రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ,"వేగం కంటే ప్రాణం విలువైనదనీ -- కొన్ని సెకన్ల ఆలస్యం ప్రమాదాన్ని నివారించవచ్చు" అనే సందేశంతో వాహనదారులు బాధ్యతాయుతంగా ప్రయాణించాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి సహకరించినప్పుడే "ప్రమాద రహిత రహదారి" సాధ్యమవుతుందని సంతమాగులూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఒంగోలు నవోదయ క్రీడాకారులు

**పోటీల్లో పాల్గొననున్న 56 మంది క్రీడాకారులు**

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 15**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక బాక్సింగ్ శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమయ్యారు. ఈ నెల 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు గుజరాత్‌లో నిర్వహించనున్న జవహర్ నవోదయ విద్యాలయ జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో హైదరాబాద్ రీజియన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఒంగోలు నవోదయ విద్యాలయానికి చెందిన మొత్తం 56 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో 34 మంది బాలురు, 22 మంది బాలికలు కలిపి మొత్తం 56 మంది క్రీడాకారులు బరిలోకి దిగనున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు వెళ్లనున్న క్రీడాకారులకు బాక్సింగ్‌కు సంబంధించిన పూర్తి క్రీడా కిట్‌లను పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ సి. శివరాం అందజేశారు. శాప్ బాక్సింగ్ శిక్షకులు పాణ్యం వేణు మాట్లాడుతూ, "అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో బాలురు, బాలికలు కలిపి 56 మంది క్రీడాకారులు హైదరాబాద్ రీజియన్ తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణం అన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో క్రమశిక్షణతో వ్యవహరించి, తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కే. కిషోర్, అనుశ్రీ, గోవిందమ్మ, జూనియర్ శిక్షకులు వంశీకృష్ణ, కొండల్ పాల్గొన్నారు.



## స్ప్రింగ్‌బోర్డ్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గిద్దలూరు, పెన్ పవర్ ఆగస్టు 15**




గిద్దలూరులోని స్ప్రింగ్‌బోర్డ్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని జాతీయ పతాకాలు, త్రివర్ణాలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ భావాన్ని చాటుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ డా. జె.వి. నారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగా లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. "విద్యార్థులు కేవలం మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోకుండా, దేశం పట్ల బాధ్యత కలిగిన మంచి పౌరులుగా ఎదగాలి. విద్యతో పాటు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ మణి చైతన్య మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అంటే కేవలం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ పతాకాన్ని ఎగురవేయడం మాత్రమే కాదని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావడమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. "నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తు. మీ తరగతి గదే నేడు మీ కార్యక్షేత్రం, విద్యే మీ శక్తి, క్రమశిక్షణే మీ ఆయుధం, మంచి వ్యక్తిత్వమే మీ నిజమైన గుర్తింపు. మీరు ఏ రంగంలో స్థిరపడినా ముందుగా మంచి మనిషిగా, బాధ్యతగల భారతీయుడిగా ఎదగాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. దేశాన్ని మార్చడానికి గొప్ప పదవుల్లో ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి విద్యార్థి నిజాయితీగా చదవడం, తల్లిదండ్రులను--గురువులను గౌరవించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం కూడా దేశసేవలో భాగమేనని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ, చిన్నతనం నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. "మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. కులం, మతం, భాష, ప్రాంతం అనే భేదాలకు అతీతంగా మనమందరం భారతీయులమనే భావన ప్రతి విద్యార్థిలో ఉండాలి. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలి" అని విద్యార్థులకు సందేశమిచ్చారు. ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాలు చేసి దేశభక్తిని చాటారు. విద్యార్థులు ప్రదర్శించిన "పాడుదామా స్వేచ్ఛా గీతం", "హిందుస్తానీ", "తిరంగా" తదితర దేశభక్తి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఎఫ్ ఏ-1 పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడా పోటీల విజేతలకు పతకాలను అందించారు. అలాగే ఇండియన్ మ్యాథ్ ఒలింపియాడ్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. చివరగా "జై హింద్ -- జై భారత్" నినాదాలతో పాఠశాల ప్రాంగణం దేశభక్తితో మార్మోగింది.

## వీరేపల్లి సచివాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు



**ఉలవపాడు, పెన్ పవర్, ఆగస్టు 15**

మండలంలోని వీరేపల్లి గ్రామ సచివాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గీతాలాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పోరాటం, త్యాగఫలం వల్లే ఈరోజు మనం స్వేచ్ఛా వాతావరణంలో శ్వాసించగలుగుతున్నాం అన్నారు. స్వాతంత్ర్యం తెచ్చుకోవడం ఎంత ముఖ్యమో, దాన్ని కాపాడుకోవడం అంతకంటే ముఖ్యం అని, ఒక మంచి పౌరుడిగా దేశ అభివృద్ధికి మనం కృషి చేయాల్సిన బాధ్యత మనకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కామేపల్లి చర్చిలో జెండా వందనంకు హాజరైన ఎంపీడీవో ఎంఈఓలు**

**ఎంపీడీవో జ్యోతిర్మయి నీ సన్మానించిన చర్చి సంఘం పెద్దలు**





సంతమాగులూరు

సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామంలో శనివారం పాస్టర్ బొంత స్వర్ణ రాజు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు హాజరయ్యారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్రం స్వేచ్ఛ అనేది ఒక కులానికి, జాతికి సంబంధించినది కాదు, భారతీయ పౌరులుగా ప్రతి ఒక్కరికి బ్రిటిష్ పాలనలో నుండి స్వతంత్రం వచ్చిన రోజు అని పేర్కొన్నారు. చర్చిలో దేవుని సన్మార్గము, ఆయన నడవడికలో నడుచుకొంటే అసలైన స్వాతంత్రం వచ్చినట్లేనని అన్నారు. దేశం కోసం, స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారు. అలాంటి మహనీయులను స్మరించుకుని జండా వందనంతో దేశ భక్తని చాటాలని ఎంఈఓ వేమవరం కోటేశ్వరరావు సంభోదించారు. పాస్టర్ గా, ఒక సామాజికవేత్తగా బొంత స్వర్ణరాజు ప్రజలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి సేవలందిస్తూ తనకంటూ ఒక గుర్తింపు పొందారని అధికారులు కొనియాడారు. చర్చి అభివృద్ధికి తోడ్పాటు నందించి, జెండా వందనం కార్యక్రమంలో పాల్గొని స్ఫూర్తిదాయకమైన బోధన అందించినందుకు అధికారులకు పాస్టర్ స్వర్ణ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో జ్యోతిర్మయిని పూలమాలవేసి, శాలువాతో సత్కరించారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు.

**వేడుకల్లో ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ పాత్రికేయులు**

క్రీస్తు బోధకులుగా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి బొంత స్వర్ణ రాజు అని ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ పాత్రికేయులు శనివారం పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొని ఆయనకు స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. చర్చి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి తీర్చిదిద్దారని ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు అంగలకుదుటి కోటేశ్వరరావు, కోశాధికారి కుమ్మెత అంజిరెడ్డి పేర్కొన్నారు. అనంతరం పాత్రికేయులకు పాస్టర్ స్వర్ణ రాజు పూలమాలవేసి, శాలువాతో సత్కరించి, కలంతో తమ గళాన్ని అధికారుల వరకు తెలియజేయడంలో పాత్రికేయుల కృషి ఎనలేనిదని గుర్తింపుగా కలం (పెన్ను) ను బహూకరిచారు. పాస్టర్ల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే దిశగా మా వంతు కృషి చేస్తామని పాత్రికేయులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ బోధకులు, క్రైస్తవులు, స్కూల్ విద్యార్థులు, పాస్టర్ సతీమణి, ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ కార్యదర్శి షేక్ నాగూర్ వలి, సభ్యులు షేక్ ఖాదర్ మస్తాన్, మంద సురేష్ బాబు, కంభంపాటి వినోద్ కుమార్, తమ్మిశెట్టి కృష్ణ, సీనియర్ పాత్రికేయులు గురునాథం ఆంజనేయులు, ఓర్సు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలి

**వైస్సార్సీపీ మండల అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి**





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్ట్ 15**

భారతదేశ స్వాతంత్ర్యం కోసం దేశప్రజలను తెల్ల దొరల అణచి వేత పాలననుండి విముక్తి కలిగించడం కోసం ఎందరో అమరులు అయ్యారని, స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో, జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పీటీసీ చేదూరివిజయభాస్కర్, కందూరి కాశీ విశ్వనాథ్ లు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ తెల్ల దొరలను ఎదిరించి పోరాడి వారి తుపాకీ తూటా లకు, ఎందరో అశువులు బాసారని, యువనాయకులు ఉరి కంభం ఎక్కరాని అన్నారు. అమరుల ఆశయాలసాధనకు అందరు కృషి చేయాలని, శాంతి, సమానత్వం వర్ధిల్లాలని అన్నారు.

**స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి**

దేశ ప్రజల ఐక్యత కోసం అందరికి సమాన హక్కులు అందాలని, పరాయి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కోసం ఎందరో అమరులయ్యారని, సమర యోధుల ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలని యంపి పి దొంత కిరణ్ గౌడ్ అన్నారు. యంపిడిఓ కార్యాలయంలో ఆయన జాతీయ జెండా ఎగురావేశారు, ఈ కార్యక్రమంలో యంపిడిఓ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయలక్ష్మి, స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ అజయ్ కుమార్,రైన్ బో హై స్కూల్ లో చైర్మన్ దొంత కిరణ్ గౌడ్, బ్రిలియంట్ హైస్కూల్ లో కరాస్పాండెంట్ కుళ్లాయప్ప, ముస్లిం యూత్ సొసైటిఅధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మౌలానా హీదాయతుల్లా జెండా ఎగురావేశారు. అన్ని ప్రభుత్వకార్యాలయాలలో, విద్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఉత్తమ వ్యవసాయ అధికారిగా ప్రకాష్‌రావు

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 15 :**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన వ్యవసాయ శాఖ అధికారులను సత్కరించారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల మండల వ్యవసాయ అధికారి ప్రకాష్‌రావును ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు.మండలంలో రైతులకు వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలు, ప్రభుత్వ పథకాలు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రావును పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ఉత్తమ గ్రంథ పాలకురాలుగా ప్రసన్న కుమారి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**

80వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజబాబు చేతులమీదుగా ఉత్తమ గ్రంథపాలకురాలు అవార్డు స్వీకరించారు. గ్రంథాలయ అభివృద్ధికి, పాఠకులకు సేవలందిం చడంలో ఆమె చేస్తున్న కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది అన్నారు.

## జనసేన కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్



**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 15**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని అన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. యువత విద్య, క్రమశిక్షణతో దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశభక్తి నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయోత్సవ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ శీను, వెంకటయ్య, లక్ష్మీరాజ్యం, పూజాల లక్ష్మి, సినిగిరి శీను, బండి శీను, పనింద్ర, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 15**

మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో ఈశ్వరమ్మ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి,ఐక్యత, ప్రజాసేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని అధికారులు సూచించారు.అనంతరం అధికారులు,సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా మస్తాన్ వలి పుట్టినరోజు వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 15**

పొదిలిలో వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైకాపా నాయకులుగా షేక్ మస్తాన్వలి కి పట్టణంలో ఎంతో ప్రజాధరణ ఉంది. కాగా శనివారం నాడు మస్తాన్ వలి పుట్టినరోజు వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గోల మారి చెన్నారెడ్డి, కళ్ళం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, ముల్లా జాకీర్, ముల్లా షాహిద్ తోపాటు పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# దేశభక్తి ఉప్పొంగేలా రెపరెలాడిన మువ్వన్నెల జాతీయ పతాకం

## – ఒంగోలు నగరంలో ఘనంగా భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు























**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 15**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఒంగోలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ను ఎగురవేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, వైద్యశాలల వద్ద జాతీయ జెండా ను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

**జిల్లా కోర్టు ప్రాంగణంలో..:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని జిల్లా కోర్టు ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. సత్యానంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, కోర్టు సిబ్బంది, న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య సముపార్జన లో ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను పరిరక్షిస్తూ, న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగే విధంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. న్యాయ సేవలను అవసరమైన ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రమేష్ బాబు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా ఎస్పీ కార్యాలయంలో...:** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, శనివారం మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌బీ, డీసీఆర్‌బీ, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్, డీపీఓ తదితర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగఫలాన్ని మన భారతీయులమంతా ఆనందంగా అనుభవిస్తున్నామని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారిని స్ఫూర్తిగా తీసుకొని దేశ సేవకు, ప్రజా సేవకు ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని పోలీసు సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) యన్.యుగంధర్ బాబు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిఐలు లు, ఆర్ఐలు, ఎస్సై లు జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో..:** ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. వెంకట కృష్ణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. వందేమాతర గీతం, జనగణమణ జాతీయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు టిడిపి అధ్యక్షులు బండారు మదన్, ఏఎంసి చైర్మన్ రాచగొర్ల వెంకటరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, మహిళానేతలు పాల్గొన్నారు.

**సిపిఐ కార్యాలయంలో..:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీపీఐ కార్యాలయం లో జాతీయ పతకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సిపిఐ రాష్ట్ర సమితి పంపిన ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ రామకృష్ణ, ఏఐపియుసి జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు కొత్తకోట వెంకటేశ్వర్లు, ప్రభాకర్, మహిళ, విద్యార్థి , యువజన, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో..:** స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందేలా కుల, మతాలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీనగర్ మంగమూరు రోడ్డులోని భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌కే పీరు, సయ్యద్ హుస్సేన్, ఆర్. శ్రీనివాసరావు, టి.సురేష్, రాజ్యలక్ష్మి, గురవయ్య, దాసు, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఒడా) కార్యాలయంలో..:** ఒంగోలు నగరంలోని సంతపేట నందు గల ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఒడా చైర్మన్ షేక్ రియాజ్ ఆవిష్కరించారు. భారత దేశ స్వాతంత్రం కోసం ధన మాన ప్రాణాలను త్యజించిన మహనీయుల ఆశయ సిద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని రియాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జెపిఓ పవన్ కుమార్,జెపిఓ రాధాకృష్ణ, ఏఓ పద్మావతి,సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..:** స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ప్రకాశం జిల్లా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి జాతీయ పతాకావిష్కరణ చేసి, త్రివర్ణ పతాకానికి గౌరవవందనం సమర్పించారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకురాలు, డిసియల్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

**వి హెచ్ పి కార్యాలయంలో.. :** విశ్వహిందూ పరిషత్ కార్యాలయం అయోధ్య భవనం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాంత అర్చక పురోహిత మఠమందిర ప్రముఖ శివశంకర్ జాతీయ పతాకమును ఎగురవేశారు.

కార్యక్రమం ప్రారంభం లో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి, సోమ సుబ్బారావు, ఇనమనమల్లూరి సీతా రామయ్య, ఈమని బలరాం, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, కే బాదరయ్య, జిల్లెళ్ళమూడి వెంకటేశ్వర్లు, పసుమర్తి వెంకటేశ్వర్లు, సాధు శ్రీనివాసగుప్త తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆర్య వైశ్య భవన్ నందు...:** ఒంగోలు వైశ్య భవన్ నందు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. వైశ్య భవన్ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కొణిజేటి రోశయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముప్పల శ్రీనివాసులు, రాష్ట్ర వాసవి సేవాదళ్ మాజీ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గార్లపాటి బ్రహ్మానందం, ఆర్యవైశ్య నాయకులు పొట్టి రాఘవ, చక్కా సుబ్బరాయుడు, చినిగేపల్లి సురేష్, సంతనూతలపాడు మండల అధ్యక్షులు పబ్బిశెట్టి శ్రీనివాసులు, మద్దిపాడు మండల అధ్యక్షులు చిన్ని అమర్నాథ్, ఒంగోలు మండల కన్వీనర్పబ్బిశెట్టి భాస్కర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాసులు, సమతులూరి సత్యనారాయణ, కూరపాటి సత్యనారాయణ తదితర ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

**కిమ్స్ హాస్పిటల్ లో...:** కిమ్స్ హాస్పిటల్.. కిమ్స్ నర్సింగ్ కళాశాల లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిమ్స్ హాస్పిటల్.. కిమ్స్ నర్సింగ్ కళాశాలలో జరిగిన వేడుకలకు డాక్టర్ సింధూర, డాక్టర్ ఏ. రామకృష్ణ ముఖ్య అతిథులు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు, దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ బాధ్యత పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబిచాయి. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఓ. ఓ. డాక్టర్ ప్రవీణ్ కుమార్, సి ఓ ఓ కే.అంకిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి . శ్రీ హరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ హర్షిణి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో...:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యెడుగుండ్లపాడులోని శ్రీ హర్షిణి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కార్యదర్శి కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు.

# ఏపీఎస్పీ 3వ పటాలం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 15: కాకినాడ జిల్లా 3వ పటాలం ఏపీఎస్పీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కమాండెంట్ కె. నవీన్ కుమార్,పద్మ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కమాండెంట్ కె.నవీన్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని, దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.గత 80 ఏళ్లలో విద్య, వ్యవసాయం,అంతరిక్షం, క్రీడలు,శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశం స్వయం సమృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు.

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో నేటి విద్యార్థుల పాత్ర కీలకమని కమాండెంట్ పేర్కొన్నారు. విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. పెద్దలను గౌరవిస్తూ సమాజం, ప్రకృతి, సంస్కృతి, భాషలు, వివిధ వర్గాలను గౌరవించాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల ప్రేమ, బాధ్యత, గౌరవ భావన ప్రతి విద్యార్థిలో ఉండాలని అన్నారు.నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తని,వారు విద్యావంతులుగా, నైపుణ్యవంతులుగా,బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. వికసిత్ భారత్ కేవలం ప్రభుత్వ లక్ష్యం కాదని, ప్రతి భారతీయుడి సమిష్టి బాధ్యత, కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 2047 నాటికి బలమైన, విద్యావంతమైన, స్వయం సమృద్ధి, సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వేడుకల్లో భాగంగా వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఎస్. దేవానందరావు,అసిస్టెంట్ కమాండెంట్లు జి.ఎస్.చంద్రశేఖరరావు,ఎస్. మన్మథరావు, పాఠశాల ప్రిన్సిపాల్, హెడ్‌మాస్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.






03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## పొదిలిలో ఘనంగా ఇమాంస పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 15**

పొదిలిలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలిసిన పలువురు శాలువా, పూలదండలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కెవిఎన్ఎల్ ప్లస్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 15**

శీలంవారిపల్లి గ్రామం లోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ కదిరి పార్థసారధి, ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు, స్కూల్ చైర్మన్ మూరం మస్తాన్ రెడ్డి కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో కె వి ఎన్ ఎల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బోడె ప్రసాద్, ఉపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, తికణం బాబురావు, షేక్ నాయబ్ రసూల్, ఇరగని మాధవరావు, నున్నా నారాయణ, పాశం సురేష్, జలాల్,తికణం లక్ష్మి నారాయణ,శంకరశెట్టి సుబ్బయ్య, మునగల వెంకటేశ్వర్లు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్స్ట్రక్చర్ పోస్ట్ లు 9 ఖాళీలు

### ఈ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 15**



గిద్దలూరు మండలంలోని పాఠశాలలలో ఖాళీగా ఉన్న పోస్టులలో 9 అకడమిక్ ఇన్ స్ట్రక్చర్ పోస్ట్ లు మంజూరు అయ్యాయి. ఈ పోస్ట్ లకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 19 అని సెలక్షైన ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1 నుండి 2027 ఏప్రిల్ 30 వరకు పాఠశాల లలో విధులు నిర్వహించాలని అర్హతలు ఉన్న అభ్యర్థులు 19వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలపడమైనది మండల విద్యాశాఖాధికారి నల్లబోతుల అశ్వనీ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని - కమిషనర్ వెంకటకృష్ణయ్య

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 15**



నగర అభివృద్ధిలో భాగంగా పారిశుధ్యం మెరుగు పరచడంలో కార్మికులు అందించే సేవలు వెలకట్టలేనివని, మీ సేవలకు సలాం అంటూ ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ టి. వెంకట కృష్ణయ్య కొనియాడారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో 20 మంది పారిశుధ్య కార్మికులను కమిషనర్ సన్మానించారు. వారితో పాటు ఐదుగురు శానిటరీ సెక్రెటరీలు, ఐదుగురు శానిటరీ మేస్త్రీలు, నలుగురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఒక శానిటరీ సూపర్వైజర్ ను కమీషనర్ సన్మానించారు. మునిసిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ నగేష్, మునిసిపల్ ఇంజినీర్ యేసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.




## గుడ్లూరు హైస్కూలుకు రూ:60,000/-ల విలువైన వస్తువులు బహుకరణ

### 1992-97 బ్యాచ్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన హెచ్.ఎం.





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 1992- 1997 బ్యాచ్ విద్యార్థులు మండల కేంద్రములో ఉన్న గుడ్లూరు హైస్కూలుకు రూ:60'000/- ల విలువైన పాఠశాలకు ఉపయోగకరమైన వస్తువులను ప్రధానోపాధ్యాయులు పీవీ రామ్ మోహన్ కు శనివారం అందజేశారు. 1992- 1997 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఈ నెల 2వతేదీన యూనియన్ సమావేశం ఏర్పాటు చేసుకొన్న నేపథ్యంలో వారు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, తమ వంతుగా ఉపయోగకరమైన వస్తువులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగా రూ:60,000/- ల విలువగల బీరువా, పెద్ద వైశాల్యం గల కంప్యూటర్ టేబుల్, లేటెస్ట్ హెచ్.పీ ప్రింటర్ లను బహుకరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసుకొని వారి గత విద్యా అనుభవాలను నెమరు వేసుకొని, ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాఠశాలలో నూతన విద్య ఉపకరణాలైన ఐ.ఎఫ్.పీ, పీ.ఏ.ఎల్ ద్వారా బోధన జరుగు విద్యావిధానమును వారు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు రాం మోహన్ మాట్లాడుతూ 1992- 1997 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి విలువైన వస్తువులు అందించడం అభినందనీయం అని, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.అనిత, కె.మాల్యాద్రి రెడ్డి, షేక్ సుల్తాన్ బాషా, జె.వెంకట్రావు, జీ.సతీష్, కె.జ్యోతి, కె.ధనమ్మ , ఉపాధ్యాయులు బత్తల వెంకటేశ్వర్లు, ఆర్.రవీంద్ర రెడ్డి, గంజి మాల్యాద్రి, కె.అనితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు పురస్కారాలు









**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలో విశిష్ట సేవలందించిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు శనివారం రంపచోడవరం లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సేవా పురస్కారాలను అందజేశారు. గంగవరం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ పుండరీనాథ్ రాంబాబు జగదీష్ అలాగే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు కు సేవా పురస్కారాలు లభించాయి. వారు ప్రజలకు అందజేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, శాసనసభ్యురాలు శిరీష దేవి, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఓ ఎస్ డి జవాలీ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న వారిని ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,జనసేన అధ్యక్షుడు సిద్ధు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, తాసిల్దార్ శ్రీనివాస్ ,మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ,అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ గజేంద్ర కుమార్ ,ఎస్సై వెంకయ్య పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## దేశభక్తి, క్రమశిక్షణ, నిష్పక్షపాతంతో విధులు నిర్వర్తించాలి

**: ఎస్పీ బిందు మాధవ్**



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 15:** దేశభక్తి, క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, నిష్పక్షపాత వైఖరితో పోలీసులు విధులు నిర్వర్తించాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ జి. బిందు మాధవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని తెలిపారు. దేశభక్తి ఒక్కరోజుకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో బాధ్యతాయుతమైన ప్రవర్తనలో ప్రతిబింబించాలని సూచించారు.పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ దేశసేవను గౌరవంగా భావించి ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో నీతి,నిజాయితీ, క్రమశిక్షణ, నిష్పక్షపాత వైఖరి, దృఢ సంకల్పం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అన్యాయం,అక్రమం, నేరాలను నిర్భయంగా ఎదుర్కొని చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న బలమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.యువత దేశ భవిష్యత్తుకు పునాదులని, దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎస్. శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి.సత్యనారాయణ, డీటీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బి.రాజశేఖర్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాసరావు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ ఎ. సన్యాసిరావు, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, కార్యాలయ పరిపాలనాధికారి ఎం.వి.వి. సత్యనారాయణ మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాల్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**కాకినాడ పెన్ పవర్, ఆగస్టు 15:**



కాకినాడ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కిర్లంపూడి తహసీల్దార్ కె సాయికిరణ్,



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు,15:** కిర్లంపూడి తహసీల్దార్, కె సాయికిరణ్ జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక అవ్వడమే కాకుండా, శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కిర్లంపూడి మండలంలో కె సాయికిరణ్ అందించిన విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ తహసీల్దార్ గా ఎంపిక చేయడం పట్ల సాయికిరణ్ సంతోషం వ్యక్తం చేశారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కె సాయికిరణ్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఎం ఈ ఓ లు,టి జోసెఫ్, మక్కా చిన్నారావు,తహసీల్దార్,కె సాయికిరణ్, ఏపీఓ, నాయుడు, ఏపిఎం,శరకణం వేదకుమారి, డిప్యూటీ ఎంపిడిఓ ఎస్ వి సుబ్బారావు, సూపరింటెండెంట్ ప్రసాద్,మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ,మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు,జనసేన నాయకులు గంధం ప్రభాకర్ మండలంలోని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికైన హరికృష్ణకు అభినందనలు తెలియజేశారు.